ప్రజాశక్తి

శుక్రవారం 11 నవంబర్ 2022 8 పేజీలు

ఎన్‌టిఆర్ కృష్ణా





కార్మిక చట్టాల పునరుద్ధరణకు

ఐక్య ఉద్యమం

సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.ఎ.గఫూర్ పిలుపు

బిల్డింగ్ అండ్ అదర్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర 7వ మహాసభ ప్రారంభం



బహిరంగ సభలో మాట్లాడుతున్న ఎం.ఎ.గఫూర్



బహిరంగ సభలో మాట్లాడుతున్న కేరళ బిసి సంక్షేమ బోర్డు చైర్మన్, ఫెడరేషన్ అఖిల భారత ప్రధాన కార్యదర్శి వి.శశికుమార్

ప్రజాశక్తి - కృష్ణాప్రతినిధి

కార్మిక చట్టాల పునరుద్ధరణకు ఉధృతంగా ఉద్యమాలు సాగించాలని సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.ఎ.గఫూర్ పిలుపునిచ్చారు. బిల్డింగ్ అండ్ అదర్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర 7వ మహాసభ గురువారం కృష్ణాజిల్లా గుడివాడలో ప్రారంభమైంది. ఈ సందర్భంగా గుడివాడలో కార్మికులు భారీ ప్రదర్శన నిర్వహించారు. అనంతరం ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు వి.ఉమామహేశ్వరరావు అధ్యక్షతన బహిరంగ సభ జరిగింది. ఈ సభలో గఫూర్ మాట్లాడుతూ జిఎస్‌టి పన్ను విధానాన్ని తీసుకొచ్చిన కేంద్రం దేశంలో ధరల పెరుగుదలకు కారణమైందన్నారు. కార్మికలకు కనీస వేతనాలు చెల్లించాలని, కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేయాలని గఫూర్ డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని వైసిపి ప్రభుత్వం ప్రతి చిన్న విషయానికీ పోలీసులను అడ్డుపెట్టుకుని కార్మికులను అక్రమంగా అరెస్టు చేస్తోందని విమర్శించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను ఐక్యంగా తిప్పికొట్టాలన్నారు. ఈ సభలో కేరళ బిసి సంక్షేమ (మిగతా 6లో)

డిమాండ్స్ డేను విజయవంతం చేయండి

బిల్డింగ్ అండ్ అదర్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర 7వ మహాసభ పిలుపు

వార్త మెయిన్ పేజీలో




ఉయ్యూరులో విద్యార్థులతోపాటు భోజనం చేస్తున్న రాష్ట్ర ఆహార కమిషన్ చైర్మన్ విజయ్ ప్రతాప్‌రెడ్డి

ప్రజాపంపిణీ వ్యవస్థ పనితీరుపై తనిఖీలు

పరిశీలించిన రాష్ట్ర ఆహార కమిషన్ చైర్మన్ విజయ్ ప్రతాప్‌రెడ్డి

ప్రజాశక్తి - ఉయ్యూరు, పెనమలూరు, మోపిదేవి, చల్లపల్లి : రాష్ట్ర ఆహార కమిషన్ చైర్మన్ సిహెచ్.విజయ ప్రతాప్ రెడ్డి, కమిషన్ సభ్యులు జక్కంపూడి కష్ణ కిరణ్ గురువారం పెనమలూరు, ఉయ్యూరుల్లో పర్యటించారు. రేషన్ దుకాణాలు, పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలను సందర్శించి ప్రజాపంపిణీ వ్యవస్థ పనితీరు పరిశీలించారు. వివిధ ప్రభుత్వ పథకాల కింద ప్రభుత్వం అందిస్తున్న పోషకాహారం, మధ్యాహ్న భోజన పథకం అమలు తీరు గురించి తెలుసుకున్నారు. ఉయ్యూరులో జడ్పీ ఉన్నత పాఠశాలను సందర్శించిన చైర్మన్ మధ్యాహ్న భోజనం అమలు పరిశీలించి విద్యార్థులకు స్వయంగా భోజనం వడ్డించి వారితో కలిసి భోజనం చేసి వాణ్యతను పరిశీలించారు. అనంతరం ప్రజాపంపిణీ వ్యవస్థలో భాగంగా ఎంఎల్ఎస్ పాయింట్‌ను సందర్శించి రేషన్ బియ్యం నిల్వలు, రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ పౌర సరఫరాలు, స్త్రీ శిశు సంక్షేమం, విద్యా, ఆరోగ్య శాఖల ద్వారా అందిస్తున్న ఆహార పథకాలు పరిశీలనకు పాఠశాలలు, అంగన్వాడీలు, హాస్టళ్ల తనిఖీలు చేస్తున్నట్లు (మిగతా 6లో)



జ్యోతిప్రజ్వలనం గావిస్తున్న కలెక్టర్ డిల్లీరావు, పక్కన ఎమ్మెల్యే విష్ణు

సృజనాత్మకతకు యువజనోత్సవాలు దోహదం

ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డిల్లీరావు

ప్రజాశక్తి - విజయవాడ, విజయవాడ అర్బన్ : యువతలో సృజనాత్మకతను వెలికితీసేందుకు యువజనోత్సవాలు దోహదపడతాయని జిల్లా కలెక్టర్ యస్ డిల్లీరావు అన్నారు. నగరంలోని దుర్గాపురం ఘంటశాల వెంకటేశ్వరరావు సంగీత నృత్య కళాశాల కళా వేదికపై గురువారం జిల్లా యువజన ఉత్సవాల ప్రారంభ కార్యక్రమానికి కలెక్టర్ డిల్లీరావు, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు, శాసనసభ్యులు మల్లాది విష్ణువర్ధన్ ముఖ్య అతిధిలుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం కళలను, కళాకారులను ప్రోత్సహిస్తోందన్నారు. దీనిలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో సంగీత, నృత్య కళాశాలలను ఏర్పాటు చేస్తున్నారన్నారు. కేవలం కూచిపూడి, భరతనాట్యంతోనే కాకుండా కథక్, మణిపురి, ఒడిస్సీ వంటి ఆయా రాష్ట్రాల సాంప్రదాయ నృత్యాల్లో కళాకారులు ప్రావీణ్యం సాధించాలన్నారు. సంగీతం, నృత్యంతోపాటు పర్యావరణం వంటి వినూత్న అంశాలపైనా చర్చ జరిగేలా కార్యక్రమాలను రూపొందించాలన్నారు. జిల్లా యువజనోత్సవాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయిలో జరిగే ఉత్సవాల్లో ఎన్‌టిఆర్ జిల్లాకు కీర్తిని తీసుకురావాలని ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రణాళిక ఉపాధ్యక్షులు, శాసనసభ్యులు మల్లాది విష్ణువర్ధన్ మాట్లాడుతూ యువత మంచిమార్గం వైపు పయనించేలా యువజనోత్సవాలు దోహదపడతాయన్నారు. దేశ కీర్తి ప్రతిష్టలను తన ప్రసంగాల ద్వారా ప్రపంచవ్యాప్తంగా చాటి చెప్పిన స్వామి వివేకానందను నేటి యువత స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. అనంతరం అధికారికంగా జిల్లా యువజన ఉత్సవాలను ప్రారంభిస్తున్నట్లు ప్రకటించారు. విద్యార్థులు (మిగతా 6లో)

కొత్త రైతు బజార్లపై

రాజకీయ గద్దలు

దుకాణాల కేటాయింపునకు రూ.4.34 కోట్లు వసూలు ?

నిబంధనలకు నీళ్లొదిలి ఇష్టారీతిన కేటాయింపులు



నిర్మాణంలో ఉన్న కృష్ణలంక రైతు బజారు

ప్రజాశక్తి - విజయవాడ : కొత్తగా ఏర్పాటు చేస్తున్న రైతు బజార్లపై రాజకీయ 'గద్దలు' వాలుతున్నాయి. కొత్త రైతు బజార్లలో దుకాణాలు ఏర్పాటు చేసుకునే రైతుల వద్ద నుండి ఇప్పటి నుండే అమ్యామ్యాలను ముక్కుపిండి వసూలు చేస్తున్నాయి. విజయవాడలో త్వరలో మూడు రైతు బజార్లను ప్రారంభించనున్నారు. తూర్పు నియోజకవర్గ పరిధిలో ఒకటి, సెంట్రల్ నియోజకవర్గ పరిధిలో రెండు రైతు బజార్ల నిర్మాణం త్వరలో పూర్తికానుంది. ఈ నేపథ్యంలో వాటిలో దుకాణాల (షాపులు) ఏర్పాటుకు అధికారులు సన్నద్ధమవుతున్నారు. ఒక్కో రైతు బజారు ఏర్పాటుకు సుమారు రూ.50 లక్షల వరకు ఖర్చయినట్లు సమాచారం. గతంలో స్వరాజ్య మైదానంలో ఉన్న రైతు బజార్‌తోపాటు పలు ప్రాంతాల్లో ఉన్న రైతు బజార్లను ట్రాఫిక్, ఇతర అవసరాల రీత్యా తొలగించిన విషయం తెలిసిందే. వీటి స్థానంలో మార్కెటింగ్‌శాఖ ఆధ్వర్యాన కొత్తగా మూడు రైతు బజార్లను ఏర్పాటు చేస్తున్నారు. 'తూర్పు' పరిధిలో కృష్ణలంక పోలీస్‌స్టేషన్ వద్ద ఒకటి, 'సెంట్రల్' పరిధిలో సాంబమూర్తి రోడ్డు, జిఎస్ రాజు రోడ్‌లో రెండు రైతు బజార్ల నిర్మాణం పూర్తికావచ్చింది. కృష్ణలంక పిఎస్ బందరు కాల్వ పక్కన రైతు బజారులో 81 దుకాణాలు, సాంబమూర్తి రోడ్డు రైతు బజారులో 95, జిఎస్ రాజు రోడ్ రైతు బజారులో 72 దుకాణాలకు మొత్తం 248 దుకాణాల ఏర్పాటుకు అధికారులు అవకాశం కల్పించారు. అయితే ఇక్కడే అధికార పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు రంగ ప్రవేశం చేశారు. దుకాణాల కేటాయింపులో రాజకీయ 'గద్దెలు' జోక్యం చేసుకుని భారీగా డబ్బులు వసూలు చేసినట్లు తెలిసింది. ఆయా నియోజకవర్గాలకు చెందిన అధికార పార్టీ నేతలు, ప్రజాప్రతినిధులు ఒక్కో షాపు కేటాయింపునకు రూ.1.50 లక్షల నుండి రూ.2 లక్షలకుపైగా, సరాసరిన ఒక్కో దుకాణం నుండి రూ.1.75 లక్షల చొప్పున రూ.4.34 కోట్లు వసూలు చేసి నిబంధనలకు విరుద్ధంగా ఇష్టారీతిన షాపులు కేటాయించినట్లు తెలిసింది. ఆయా రైతు బజార్ల ప్రాంతాల్లోని కొందరు (మిగతా 6లో)

ఇబిసి నేస్తం పథకం ద్వారా ఆర్థిక సాయం

• ఈ నెల 14 వరకు పేర్లు నమోదు • నగర కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

ప్రజాశక్తి-విజయవాడ : ఈ ఏడాది చివరి నాటికి 45 ఏళ్ళు నిండిన ఒ.సి మహిళలకు (కాపు నేస్తం లబ్దిదారులు మినహాయింపు) వై.యస్.ఆర్ ఇ.బి.సి నేస్తం పథకం ద్వారా ప్రభుత్వం ఆర్థిక సహాయం అందచేయనున్నట్లు నగరపాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ... గతంలో లబ్ధిపొందిన లబ్దిదారుల జాబితా సచివాలయంలో వారి వెల్ ఫేర్ సెక్రటరి ద్వారా వెరిఫికేషన్ జరుగుతుం దన్నారు. కొత్తగా అర్హులైన లబ్దిదారులు (గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా పేర్ల నమోదుతోపాటు దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం కొనసాగుతుందన్నారు. నవంబర్ 14వ తేదీ వరకు పేర్ల నమోదు ప్రక్రియ ఉంటుందని తెలిపారు. 45-60 సంవత్సరాల మధ్య వయసు ఉన్న ఒసి మహిళల(కాపు నేస్తం లబ్దిదారులు మినహాయింపు) ఆర్థిక సాదికారిత కొరకు సంవత్సరానికి రూ.15000 చొప్పున వై.యస్.ఆర్ ఇబిసి నేస్తం పథకం ద్వారా ఆర్థిక సహాయం అందిస్తామన్నారు. బి.పి.ఎల్ కుటుంబానికి చెందిన వారు మాత్రమే అర్హులన్నారు. కొత్తగా దరఖాస్తు చేసుకొను వారు తగిన ఆధారాలతో - ఆధార్ కార్డు, ఆధార్ అప్డేట్ హిస్టరీ, రైస్ కార్డు, కాస్ట్ సర్టిఫికేట్ (ఎపి సేవ్) , ఎలక్ట్రికల్ బిల్ దరఖాస్తుతో పాటు సమర్పించాలని కోరారు. వారి వారి సమీపంలోని సచివాలయంలో నవంబర్ 14 వ తేది లోపు దరఖాస్తు చేసుకోనవాలని కోరారు.

ధాన్యం కొనుగోళ్లకు ఏర్పాట్లు చేయాలి: జెసి

ప్రజాశక్తి-విజయవాడ : ధాన్యం కొనుగోళ్లకు అన్ని ఏర్పాట్లు చేసి సిద్ధంగా ఉండాలని జాయింట్ కలెక్టర్ నుపూర్ అజయ్ అధికారులను ఆదేశించారు. ఖరీఫ్ ధాన్యం కొనుగోళ్లపై శుక్రవారం నగరంలోని కలెక్టరేట్ కాన్ఫరెన్స్‌హాల్ నుండి ఆర్డీవోలు, ఎంపీడీవోలు, తహాసిల్దార్లు, పౌర సరఫరాలు, వ్యవసాయ శాఖ అధికారులతో జాయింట్ కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్లో రైతు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధరకు కొనుగోలు చేయాలన్నారు. దళారుల నుండి మోసపోకుండా రైతులు తమ ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలలో విక్రయించుకునేలా రైతులను సమాయత్తం చేయాలన్నారు. ఈనెల 15వ తేదీ నుండి ధాన్యం కొనుగోలు జరిగేలా రైతు భరోసా కేంద్రాలను సిద్ధం చేయాలన్నారు. ఈ ఖరీఫ్ సీజన్లో 1,24,000లక్షల మెట్రిక్ టన్నులు ధాన్యం కొనుగోలు చేసేలా లక్ష్యాన్ని నిర్దేశించా మన్నారు. కొనుగోలు కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు చేయాలని ముఖ్యంగా గన్నీలు, వేయింగ్ మిషన్లు వంటి వాటిని సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న మద్దతు ధర, కొనుగోలు కేంద్రాల వివరాలపై మొబైల్ థీస్ పర్సింగ్ వాహనాల ద్వారా ప్రచారం నిర్వహించా లన్నారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా సకాలంలో చెల్లింపులు జరిగేలా అన్ని ముందస్తు చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ నుపూర్ అజయ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అధికారులను ఆదేశించారు.వీడియో కాన్ఫరెన్సులో వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ ఎం విజయభారతి, సివిల్ సప్లై డిస్ట్రిక్ట్ మేనేజర్ శివరామమూర్తి,డి.ఎస్.ఒ పి.కోమలి పద్మ, డిస్ట్రిక్ట్ కోఆపరేటివ్ ఆఫీసర్ సిహెచ్ శైలజ ఉన్నారు.

మొబైల్ అన్న క్యాంటిన్ సేవలు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కేశినేని ఫౌండేషన్ ట్రస్టీ కేశినేని శివనాథ్ చిన్ని ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుద్దా వెంకన్న, తెలుగుదేశం పార్టీ బిసి మైనార్టీ నాయకులు, రాష్ట్ర అధికార ప్రతినిధి నాగుల్ మీరా సహకారంతో పశ్చిమ నియోజకవర్గంలో నడుస్తున్న మొబైల్ అన్న క్యాంటీన్ గురువారం 37వ డివిజన్ చిట్టూరి కాంప్లెక్స్‌లో ఏర్పాటు చేసి 500 మంది నిరుపేదలకు భోజనం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ యువ నాయకులు కాండ్రేగుల రవీంద్ర, 37వ డివిజన్ నాయకులు గణప రాము, అమానుల్లా, గొండెల చిట్టి, సాధరబోయిన ఏడుకొండలు, రాజగిరి అశోక్, చీపిళ్ళ వెంకటేశ్వరరావు, ఈగల సాంబ, తుపాకుల వెంకటేశ్వరరావు, సోమి వెంకటేశ్వరరావు, ఆదిత్య కిరణ్ పాల్గొన్నారు.

మంచినీటి బోరు ప్రారంభం

ప్రజాశక్తి-వత్సవాయి : ప్రజల అవసరాలు తీర్చడం కోసం స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావడం చాలా గర్వించదగ్గ విషయమని గ్రామ సర్పంచి దుర్గరాణి శ్రీధర్ అన్నారు. మండలంలోని కన్నెవీడు గ్రామంలో ఖమ్మం వారి గ్రేస్ సర్వీసు సొసైటీ ఆధ్వర్యంలో చేతిపంపు బోరును వేశారు. బోరు పంపును గ్రామ సర్పంచి సేవా దుర్గా రాణి శ్రీధర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్వచ్ఛంద సేవా సంస్థల ద్వారా గ్రామంలో సమస్యలు తెలుసుకుని ప్రజల అవసరాల కోసం మంచినీటి బోర్లను వేయటం చాలా గర్వించదగ్గ విషయమని పేర్కొన్నారు. పదిమందికి ఉపయోగపడే పనులు చేయటం చాలా అభినందనదాయకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ ప్రసాద్, అబ్రహం తదితరులు పాల్గొన్నారు.

కిట్లు అందజేత

ప్రజాశక్తి - భవానీపురం

భవానీపురంలోని40వ డివిజన్ పరిధిలోని ఐదు అంగనవాడీ కేంద్రాలలో 100 మంది గర్భవతులు, బాలింతలకి వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ కిట్లను విఎంసి స్టాండింగ్ కమిటీ మెంబెర్, 40వ డివిజన్ కార్పొరేటర్ యరడ్ల ఆంజనేయ రెడ్డి చేతుల మీదుగా గురువారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ జి. ప్రశాంతి, అంగన్‌వాడి టీచర్లు, ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

ఆకస్మిక గుండెపోటు, పక్షవాతం వంటి అత్యవసర వ్యాధులకు

టెలిమెడిసిన్ పరిష్కారం

జాతీయ సదస్సులో డాక్టర్ పోతినేని రమేష్‌బాబు



మాట్లాడుతున్న పోతినేని రమేష్‌బాబు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ఆకస్మిక గుండెపోటు, పక్షవాతం వంటి అత్యవసర వ్యాధులకు టెలి మెడిసిన్, టెలి ఐ.సి.యూ వైద్య విధానాలు చక్కటి పరిష్కారమని ప్రముఖ గుండె వైద్య నిపుణులు, రమేష్ హాస్పటల్స్ చైర్మన్ డాక్టర్ పోతినేని రమేష్‌బాబు అన్నారు. టెలి మెడిసిన్ ఆఫ్ ఇండియా, కేరళ ఛాప్టర్ ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు జరిగే ' టెలిమెడికాన్ - 2022 ' జాతీయ సదస్సు కొచ్చిన్‌లోని అమృత హాస్పటల్‌లో ప్రారంభమైంది. ఈసందర్భంగా డాక్టర్ రమేష్‌బాబు టెలి మెడిసిన్‌పై మాట్లాడారు. గత రెండు దశాబ్దాల నుండి ప్రభుత్వ, ప్రయివేటు భాగస్వామ్యంతో టెలి మెడిసిన్ వైద్యంలో రమేష్ హాస్పటల్స్ సాధించిన విజయాలను, పేదలకు అల్పాదాయ వర్గాలకు అందిస్తున్న ఉచిత సేవలను తెలియచేశారు. గత ఆరు నెలలుగా విజయవాడ, గుంటూరు , ఒంగోలు నందు ఇంటెన్సిస్ కేర్ యూనిట్లలో టెలి ఐసియు కాన్సెప్ట్‌ను ప్రారంభించినట్లు తెలిపారు. దీని ద్వారా సెంట్రల్ కమాండ్ స్టేషన్‌ను ఇంటెన్సివ్ కేర్ యూనిట్లకు అనుసంధానం చేసి రోగి ఆసుపత్రిలో చేరిన దగ్గర నుండి డిశ్చార్జి అయ్యే వరకు క్రిటికల్ కేర్, మల్టీస్పెషాలిటీ వైద్య నిపుణుల పర్యవేక్షణ గురించి తెలిపారు.ఇంటెన్సివ్ కేర్ విభాగంలో క్రిటికల్ కేర్ వైద్య నిపుణులు కొరతతో నివారింపదగిన మరణాలు కూడా సంభవిస్తున్నాయని వీటిని అధిగమించడానికి టెలి ఐసియూ విధానాన్ని పరిష్కారంగా చూడవచ్చని డాక్టర్ రమేష్‌బాబు తెలిపారు. రాబోయే 5జి టెక్నాలజీ ద్వారా అత్యవసర పరిస్థితులలో రోగులు, డాక్టర్లను తమ మొబైల్ ఫోన్ నుండే సంప్రదించవచ్చని అన్నారు.

ఉద్యోగుల సమస్యలపై చిత్తశుద్ధితో కృషి చేయాలి

ప్రజాశక్తి కంచికచర్ల : ఉద్యోగులు, పెన్షనర్లకు సంబంధించిన అనేక సమస్యలు పరిష్కరించే క్రమంలో నూతనంగా ఏర్పడిన కంచికచర్ల ఎన్జీవో అసోసియేషన్ యూనిట్ కార్యవర్గం చిత్తశుద్ధితో దృఢ సంకల్పంతో పనిచేయాలని ఏపిఎన్జీవో జిల్లా అధ్యక్షుడు ఎ. విద్యాసాగర్ అన్నారు. ఏపి ఎన్జీవో అసోసియేషన్ కంచికచర్ల తాలూకా యూనిట్ ఎన్నిక ఏకగ్రీవం అయ్యింది. గురువారం స్థానిక ఎన్జీవో భవన్ లో నూతనంగా ఎన్నికైన కార్యవర్గాన్ని ఆయన అభినందించారు. ఎన్నికలలో పదకుండు పదవులకు గాను పదకుండు నామినేషన్లు రావడంతో ఏకగ్రీవంగా ఎన్నికైనట్లుగా ఎన్నికల అధికారి యువి పురుషోత్తమ రాజు తెలిపారు. అదేరోజు సాయంత్రం నూతన కార్యవర్గ సభ్యులతో ప్రమాణస్వీకారం నిర్వహించారు.

నూతన కార్యవర్గం : కార్యవర్గ అధ్యక్షుడిగా ఎవి శివారెడ్డి, కార్యదర్శిగా ఎం బిక్షాలు (వైద్య, ఆరోగ్యశాఖ) కోశాధికారిగా షేక్ నాగుల్ (పంచాయతీరాజ్ శాఖ) సహధ్యక్షుడుగా ఎం అంకమ్మరావు (రెవిన్యూ శాఖ) ఉపాధ్యక్షులుగా వి వెంకటేశ్వర రెడ్డి (వైద్య ఆరోగ్యశాఖ) కే శిరీష (రెవెన్యూ శాఖ) వై దాసు (సోషల్ వెల్ఫేర్) సంయుక్త కార్యదర్శిలుగా యం. శ్రీనివాసరావు (వైద్య ఆరోగ్యశాఖ) డి దివ్య (స్టాంప్స్ మరియు రిజిస్ట్రేషన్ శాఖ) ఎన్ బాల కోటేశ్వరరావు (పశు సంవర్ధన శాఖ) షేక్ తరభి (మహిళా శిశు సంక్షేమ శాఖల) నుండి ఎంపికయ్యారు. ఎన్నికల ప్రక్రియలు ఎన్నికల అధికారిగా యూవీ పురుషోత్తంరాజు, సహాయ ఎన్నికల అధికారిగా శ్రీనివాసరావు, ఎన్నికల పరిశీలికలుగా యం రాజూబాబు వ్యవహరించారు.

రూ.50 లక్షలతో సిసి రోడ్ల నిర్మాణం

ప్రజాశక్తి - గంపలగూడెం

గ్రామంలో 50 లక్షలతో సిమెంట్ రోడ్లు వేయనున్నట్లు తిరువూరు ఎమ్మెల్యే కొక్కిలిగడ్డ రక్షణ నిధి తెలిపారు. గురువారం ఆయన మండలంలోని ఆర్లపాడు గ్రామంలో గడపగడపకు మనప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానికంగా 40 లక్షలతో నిర్మించిన సచివాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆ గ్రామ సర్పంచ్ కూరాకుల త్రివేణి అధ్యక్షతన జరిగిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామంలో అనేక సంక్షేమ పథకాలకు కోట్లాది రూపాయలు వెచ్చించినట్లు తెలిపారు. తిరువూరు ఏఎంసి అధ్యక్షులు సేలం నాగ నర్సిరెడ్డి, ఎంపీపీ జి శ్రీలక్ష్మి, జడ్పిటిసి సభ్యుడు కోట శామ్యూల్, ఎంపీటీసీ గడ్డం మరియమ్మ, ఉప సర్పంచ్ దుంప ధనమ్మ, నాయకులు దుంప వెంకటరెడ్డి, చెన్నకేశవరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు చావా వెంకటేశ్వరరావు, ఎంపీడీవో వై పి రెడ్డి , రెవెన్యూ ఇన్స్పెక్టర్ బొల్లె పోగు మోహన్ పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు : ఎంఎల్ఏ

ప్రజాశక్తి -నందిగామ

పట్టణంలోని 12 వ వార్డు అయ్యప్ప నగర్ లో గురువారం నిర్వహించిన 'గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం'లో భాగంగా శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్‌రావు ప్రతి ఇంటికీ తిరుగుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను పనితీరును వివరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హత ఉండి సంక్షేమ పథకాలు అందని వారు వార్డు సచివాలయాల్లో దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. 12 వ వార్డు పరిధిలో జలజీవన్ మిషన్ కార్యక్రమంలో భాగంగా వాటర్ పైపులైను లు ఏర్పాటు పనులు తుది దశకు చేరుకున్నాయని, వార్డు ప్రజలకు ఇబ్బంది లేకుండా ట్యాంకర్ల ద్వారా తాగునీరు సరఫరా చేస్తున్నామని చెప్పారు. నగర పంచాయతీ కమిషనర్ జయరాం,ఏఈ , కౌన్సిల్ కో ఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

ఐద్వా ఆధ్వర్యంలో స్టడీ అవర్

ప్రజాశక్తి-జగ్గయ్యపేట

మండలంలోని షేర్ మహమ్మద్ పేట గ్రామంలో ఐద్వా ఆధ్వర్యంలో ఎస్సీ కాలనీలో 10 రోజుల నుండి ఎస్సీ, ఎస్టీ, బీసీ పేద విద్యార్థులకు స్టడీ అవర్స్ నిర్వహిస్తున్నారు. పేద విద్యార్థులకు సేవ చేయాలనే దక్పథంతో మానస అనే ఉపాధ్యాయిని విద్యార్థులకు సాయంత్రం 6 గంటల నుండి 8 గంటల వరకు స్టడీ అవర్స్ నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా నాయకురాలు సోమోజు నాగమణి మాట్లాడుతూ గ్రామంలో విద్యార్థులకు మంచి విద్యను అందించాలని లక్ష్యంతో స్టడీ అవర్స్ ఏర్పాటు చేశామని, కాబట్టి విద్యార్థుల తల్లిదండ్రులు వారి పిల్లలకు ఈ ఉచిత స్టడీ అవర్స్ ను ఉపయోగించుకోవాలని కోరారు.

అదనపు తరగతి గదుల నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి-కంచికచర్ల : మండలంలోని గండేపల్లి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రూ.65 లక్షల అంచనా వ్యయంతో నూతనంగా నిర్మించనున్న అదనపు తరగతి గదుల నిర్మాణానికి నందిగామ ఎమ్మెల్యే డాక్టర్ జగన్ మోహన్ రావు గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి విద్యారంగంలో సమూల మార్పులకు నాంది పలికారని, నాడు -నేడు కార్యక్రమం ద్వారా రూ.వేల కోట్లు ఖర్చు చేస్తూ ప్రభుత్వ పాఠశాల రూపురేఖలు మారుస్తున్నారన్నారు. పాఠశాల నిర్మాణ పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించడం తోపాటు త్వరగా పూర్తిచేసేలా సంబంధిత అధికారులు పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి వేల్పుల ప్రశాంతి, ఎమ్మార్వో రాజకుమారి, గ్రామ సర్పంచ్ బొక్కా రవి కుమార్, ఉప సర్పంచ్ బెల్లంకొండ సుబ్బారావు, ఏఈ రవి కుమార్ పాల్గొన్నారు


శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే

ప్రజాశక్తి
జిల్లా వార్తలు 3
శుక్రవారం 11 నవంబర్ 2022

గన్నవరం పంచాయతీలో రూ.1.58 కోట్లు దుర్వినియోగం : డిపిఒ

చెక్ పవర్ రద్దుపై పదిరోజుల్లో సంజాయిషీ ఇవ్వాలని సర్పంచ్‌కి నోటీసులు

ప్రజాశక్తి-కృష్ణాప్రతినిధి

గన్నవరం పంచాయతీ సర్పంచ్ నిడమర్తి సౌజన్య చెక్ పవర్‌పై తాత్కాలిక ఆంక్షలు విధిస్తూ డిపిఒ ఎస్.వి.నాగేశ్వరనాయక్ గురువారం ఆదేశాలు జారీ చేశారు. సర్పంచ్ చెక్ పవర్ ఎందుకు రద్దు చేయకూడదో 10 రోజుల్లో సమాధానం ఇవ్వాలని నోటీసుల్లో పేర్కొన్నారు. పంచాయతీ సర్పంచ్ సౌజన్య, కార్యదర్శి రాజేంద్రప్రసాద్‌లు పంచాయతీ నిధులు రూ. 1,58,12,672 దుర్వినియోగం చేశారని గుర్తించారు. గ్రామ పంచాయతీ పరిపాలనపై రాబడిన అవినీతి అభియోగాలపై గుడివాడ డివిజనల్ పంచాయతీ అధికారి సంపతికుమారి విచారణ నివేదికను డిపిఒకు సమర్పించారు. అవినీతి రుజువు కావడంతో సర్పంచ్‌కు గ్రామ పంచాయతీ నిధులు డ్రాచేసే అధికారం ఎందుకు తొలగించరాదో వివరణ ఇవ్వాల్సిందిగా షోకాజ్ నోటీసు జారీ చేశారు. గన్నవరానికి చెందిన ముప్పానేని రవి కుమార్, బెజవాడ నాగరాజు, ఎల్.వి.ప్రసాద్, ఇతర వార్డు మెంబర్లు, గన్నవరం గ్రామ పంచాయతీలో కోట్ల రూపాయల అవినీతి జరిగినట్లుగా జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. విచారణ చేపట్టాల్సిందిగా డిపిఒను ఆదేశించారు. డిపిఒ ఆదేశాల మేరకు గుడివాడ డిఎల్‌పిఒ పంచాయతీకి వచ్చి పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి రికార్డులు తీసుకెళ్లారు. అయితే గ్రామ పంచాయతీ ద్వారా చేపడుతున్న పనులు ప్రభుత్వ ఉత్తర్వులను ఉల్లంఘించి అనేక అక్రమాలు జరుగుతున్నాయనీ, సర్పంచ్, కార్యదర్శులు గ్రామ పంచాయతీ నిధులు దుర్వినియోగం చేశారని, నిధుల దుర్వినియోగంపై పంచాయతీరాజ్ కమిషనర్‌కు కూడా వార్డు మెంబర్లు ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో గుడివాడ డివిజనల్ పంచాయతీ అధికారి విచారణ చేపట్టారు. ఈ విచారణలో సాధారణ నిధులు రూ1,53,85,010లు, 14 వ ఆర్థిక సంఘ నిధులు రూ. 95,155, 15 వ ఆర్థిక సంఘ నిధులు రూ. 3,32,507 వెరశి వివిధ పద్దుల క్రింద ఖర్చు చేయబడిన మొత్తం రూ. 1,58,12,672 దుర్వినియోగం అయినట్లు ప్రాథమిక నివేదిక సమర్పించారు. సదరు నివేదికపై జారీ చేయబడిన ఉత్తర్వుల మేరకు గ్రామ పంచాయతీ సర్పంచ్, కార్యదర్శులు వివిధ పద్దుల క్రింద ఖర్చు చేయబడి దుర్వినియోగం చేసిన నిధులు రూ. 1,58,12,672లుగా నిర్ధారించారు. సర్పంచ్ వాటా క్రింద రూ 79,06,336లు, కార్యదర్శి వాటా క్రింద రూ .79,06,336లు పొందారని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. నిధులు డ్రా చేయు అధికారంపై ముందస్తు నోటీసు జారీ చేసి ఆంక్షలు విధించే అధికారం జిల్లా పంచాయతీ అధికారికి ఉందని తెలిపారు. నిధులు దుర్వినియోగమైనట్లుగా నిర్ధారణకు వచ్చినందున గ్రామ పంచాయతీ నిధులు డ్రా చేసే అధికారము (చెక్ పవర్) పూర్తిగా ఎందుకు తొలగించరాదో 10 రోజుల్లో సంజాయిషీ తెలపాల్సిందిగా షోకాజ్ నోటీసు జారీ చేశామని డిపిఒ తెలిపారు. గడువులోగా ఏ విధమైన సంజాయిషీ రాకపోయినా, ఇచ్చిన పత్రంలోని అంశాలు సహేతకంగా లేకపోయినా సర్పంచ్, కార్యదర్శిపై చర్యలు తీసుకుంటామని డిపిఒ పేర్కొన్నారు. నిధులు డ్రా చేసే అధికారంపై తాత్కాలికంగా ఆంక్షలు విధిస్తూ మరో ఉత్తర్వులు వచ్చే వరకూ అన్ని చెక్కులు గుడివాడ డివిజనల్ పంచాయతీ అధికారి (జాయింట్ సిగ్నేచర్) తో చెల్లుబాటు అయ్యేలా సూచనలు చేస్తూ నోటీసుల్లో పేర్కొన్నారు.

అంతర్జాతీయ శాస్త్రీయ దినోత్సవం

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్

అంతర్జాతీయ శాస్త్రీయ దినోత్సవం (ఇంటర్నేషనల్ సైన్స్ డే) ను పురస్కరించుకొని కృష్ణా యూనివర్శిటీ బయో సైన్సస్ అండ్ బయో టెక్నాలజీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో శాస్త్ర విజ్ఞాన ప్రాజెక్ట్ మోడల్స్ ప్రదర్శన జరిగింది. ఇందులో జంతు శాస్త్ర, వృక్ష శాస్త్ర, జీవ సాంకేతిక శాస్త్ర



విద్యార్థినీ, విద్యార్థులు తమ తమ ప్రతిభను కనబర్చారు. 50 మోడళ్లలో పది మోడళ్లను న్యాయ నిర్ణేతల సమక్షంలో ప్రదర్శించి విశ్లేషించారు. వీటి నుండి ఉత్తమ 5 ప్రదర్శనలకు నగదు బహుమతులు రెక్టార్ డి.సూర్య చంద్రరావు చేతుల మీదుగా అందజేశారు. న్యాయ నిర్ణేతలుగా ఆచార్య జయలక్ష్మి, ఆచార్య వై. కే. సుందరకృష్ణ,, ఆచార్య వీర బ్రహ్మచారి వ్యవహరించారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ జె. నవీన లావణ్య లత, డాక్టర్ సుశీల సమన్వయకర్తలు గా వ్యవహరించారు. ఉత్తమ ప్రదర్శనకు గాను ప్రథమ స్థానంలో లివింగ్ స్టన్, అజీజ్ బాబా లకు, ద్వితీయ స్థానంలో వంశీ, దిలీప్ లకు, తతీయ స్థానంలో సీతారామరాజు, దుర్గలకు బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులకు వైస్ ఛాన్సెలర్ కే. బి. చంద్ర శేఖర్, రిజిస్ట్రార్ ఎం.రామిరెడ్డి అభినందనలు తెలిపారు.

సస్యరక్షణ చర్యలతో ఎండుతెగులు నివారణ

జిల్లా ఉద్యానవన శాఖాధికారి జ్యోతి

ప్రజాశక్తి-ఉయ్యూరు

క్యాబేజీ పైరులో ఆకు ఎండుతెగులు నివారణకు చర్యలు తీసుకోవాలని జిల్లా ఉధ్యానవన శాఖ అధికారి జ్యోతి అన్నారు. పెదఓగిరాలలో క్యాబేజీ పైరును గురువారం ఆమె పరిశీలించగా ఆకు ఎండుతెగులు సోకడాన్ని ప్రస్తుతం మంచు ఎక్కువగా ఉన్నందున ఈ తెగులు వ్యాప్తి చెందుతోందన్నారు. నీరు పెట్టే సమయంలో నీటి ద్వారా బ్యాక్టీరియా వ్యాప్తి చెందుతోందన్నారు. దీని నివారణకు చేపట్టాల్సిన సస్యరక్షణ చర్యలను రైతులకు తెలిపారు.

గృహ నిర్మాణాలకు ప్రాధాన్యతనివ్వాలి : కలెక్టర్

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

గృహ నిర్మాణం వేగవంతం చేయటానికి ప్రతి శనివారం హౌసింగ్ డేగా పాటించాలనీ, పట్టణ, గ్రామీణ అధికారులు కమిటీలు వేసి ప్రతి శనివారం కనీసం రెండు లేఅవుట్లు సందర్శించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సమీర్ శర్మ కలక్టర్లకు సూచించారు. అమరావతి సచివాలయం నుండి కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. అనంతరం జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా అధికారులతో మాట్లాడుతూ జిల్లాలో గృహనిర్మాణం వేగవంతం చేయటానికి ప్రతి శనివారం హౌసింగ్ డేగా పాటించాలని ప్రభుత్వం ఆదేశించిందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మండల ప్రత్యేకాధికారి, పట్టణ ప్రాంతాల్లో మున్సిపల్ కమిషనర్ల నేతత్వంలో తహశీల్దారు, ఎంపిడివోలు, హౌసింగ్, ఆర్ డబ్ల్యూఎస్, పిఆర్, విద్యుత్ శాఖల ఎఈలు, మెప్మా, డ్వామా, మండల అధికారులతో కూడిన బృందాలు ప్రతి శనివారం కనీసం రెండు లే అవుట్ సందర్శించి గహ నిర్మాణం పురోగతి, సమస్యలు గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేయాలన్నారు. .జాయింట్ కలెక్టర్ డా. మహేష్ కుమార్ రావిరాల, సిపివో శ్రీలత, జడ్పి సిఇవో జి. శ్రీనివాసరావు, హౌసింగ్ పిడి ఏ. శ్రీధర్, డీఎల్డీవో సుబ్బారావు, డిఆర్ డిఎ పిడి సిఎస్ఆర్ వరప్రసాద్, పంచాయితీరాజ్. ఎస్. ఈ వీరస్వామి, డిపివో నాగేశ్వర్ నాయక్. మున్సిపల్ కమీషనర్ చంద్రయ్య, ఎడి సర్వే గోపాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

రైతుల సమస్యల పరిష్కారానికి కంట్రోల్ రూమ్‌లు : జెసి

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కష్ణా)

ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో జిల్లాలో 316 రైతు భరోసా కేంద్రాలు (ఆర్ బీకే)లలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని జాయింట్ కలెక్టర్ డాక్టర్ మహేష్ కుమార్ రావిరాల గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుత ఖరీఫ్లో ధాన్యం కొనుగోలుకు రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ప్రతి కేంద్రంలో నాణ్యతా ప్రమాణాలు కొలిచే పరికరాలు, అవసరమైన సాంకేతిక సిబ్బందిని ఏర్పాటు చేశామని తెలిపారు.

క్రీడాకారుల ఎంపిక పోటీలు

ప్రజాశక్తి-అవనిగడ్డ

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పుట్టిన రోజును పురస్కరించుకొని డిసెంబర్ 21న జగనన్న క్రీడా సంబరాల్లో భాగంగా గురువారం అవనిగడ్డలో నియోజకవర్గ స్థాయి క్రీడాకారుల ఎంపిక పోటీలను ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు ప్రారంభించారు ప్రతిభావంతులైన క్రీడాకారులను ఎంపిక చేస్తారన్నారు.

వేగంగా ఇళ్ల నిర్మాణాలు : జడ్‌పిటిసి

ప్రజాశక్తి-చల్లపల్లి

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి నిర్దేశించిన లక్ష్యానికి అనుగుణంగా గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ సారధ్యంలో జగనన్న కాలనీల్లో పక్కా గృహాల నిర్మాణం వేగవంతంగా సాగుతోందని చల్లపల్లి జెడ్పీటీసీ సభ్యురాలు రాజులపాటి కళ్యాణి అన్నారు. చల్లపల్లి మండలం కొత్తమాజేరులోని జగనన్న కాలనీలో నిర్మాణంలో ఉన్న పక్కా గృహాలను గురువారం ఆమె పరిశీలించారు. ప్రభుత్వం జగనన్న కాలనీలో మౌలిక సౌకర్యాలు కల్పన వేగవంతంగా చేస్తోందని లబ్దిదారులు వేగంగా గృహాలు నిర్మించుకుంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షులు రాజులపాటి శివప్రసాద్, గ్రామ ప్రముఖులు కళ్లేపల్లి లక్ష్మీనారాయణ, వైసీపీ నాయకులు బెల్లపు హరిబాబు పాల్గొన్నారు.

సర్వేలు వేగవంతం చేయండి : డిఎల్‌పిఒ

ప్రజాశక్తి-గన్నవరం

ఉంగుటూరు మండలం నందమూరి గ్రామ సచివాలయాన్ని ఆకస్మికంగా గుడివాడ డి ఎల్ డి ఓ తనిఖీ చేశారు. గ్రామ వాలంటీర్లు అందరికీ ఆయుష్మాన్ భారత్ సర్వేని వేగవంతం చేయాలని కోరారు. గ్రామ సచివాలయ రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తంచేశారు. ఎంపీడీవో శేషగిరిరావు, పంచాయతీ విస్తరణ అధికారి అమీర్ భాషా, గ్రామ సచివాలయ సెక్రటరీ సరోజినీ, గ్రామ సచివాల సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

బాలుడికి గాయాలు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు

గుడ్లవల్లేరు నుంచి గుడివాడ వెళ్లే ప్రధాన రహదారి దాటుతుండగా మోటార్ బైక్ ఢీకొనగా విద్యార్థికి బలమైన గాయాలైన సంఘటన గుడ్లవల్లేరులో చోటుచేసుకుంది. గుడ్లవల్లేరు గ్రామానికి చెందిన పి.చిన్ని కృష్ణ శ్రీ సాయి విద్యానికేతన్‌లో ఒకటో తరగతి చదువుతున్నాడు. గురువారం స్కూల్‌కి వెళ్లే మార్గమధ్యంలో కార్పొరేషన్ బ్యాంక్ వద్ద రోడ్డు దాటుతుండగా మోటార్ బైక్ గట్టిగా ఢీకొనగా ఎడమకాలు, తలపైన బలమైన గాయాలయ్యాయి. బాలుని తండ్రి మరికొందరు గమనించి గాయాల పాలైన బాలుడిని సమీపంలోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. డాక్టర్ వేణుగోపాల్ ప్రాథమిక వైద్యం అందించారు. మెరుగైన చికిత్స కోసం గుడివాడ ప్రభుత్వాసుపత్రికి తరలించినట్లు బంధువులు తెలిపారు.

దాళ్వాకు అనుమతివ్వాలని రైతుల దీక్ష

ప్రజాశక్తి-బంటుమిల్లి

పెడన నియోజకవర్గం పరిధిలోని బంటుమిల్లి, కృత్తివెన్ను మండలాల్లో దాళ్వా వరి పంట సాగునకు అనుమతి ఇవ్వాలని కోరుతూ ఎపి రైతుసంఘం బంటుమిల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో బంటుమిల్లి పాత పంచాయతీ కార్యాలయం ఎదుట రైతులు రిలే నిరాహార దీక్షలను గురువారం చేపట్టారు.



దీక్షల్లో కూర్చున్న రైతులు

గతంలో ఎన్నికల సమయంలో వైసిపి నాయకులు తాము అధికారంలోకి వస్తే రెండు పంటలకు సాగునీటిని ఇస్తామని హామీ ఇచ్చారని నాయకులు గుర్తుచేశారు. ఇప్పుడు దాళ్వా పంటకు అనుమతి ఇవ్వబోమని చెబుతుండటం బాధాకరమన్నారు. ఈ ప్రాంతంలో మరో పంట సాగునకు అనువుగా లేనందున దాళ్వా పంటకు అనుమతి ఇవ్వాలని రైతులు, రైతు నాయకులు డిమాండ్‌చేశారు. ఈ కార్యక్రమంలో ఎపి రైతుసంఘం కృష్ణాజిల్లా కార్యదర్శి గౌరిశెట్టి నాగేశ్వరరావు, బంటుమిల్లి మండల కార్యదర్శి లంకదాసుల అజయ్ ఘోష్, సుజ్ఞానం జనార్ధనరావు, ప్రతి గాంధీ, గాజుల రాజు, ప్రతి కొండ, వెంట్రపాటి సురేష్, వెంట్రపాటి శ్రీను, మారిపోయిన నాగార్జున, వంగల రాజు, రైతులు పాల్గొన్నారు.

ఆజాద్ 134వ జయంతి

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్

స్వాతంత్ర సమరయోధులు, దేశ మొట్టమొదటి కేంద్ర విద్యాశాఖ మంత్రి మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ 134వ జయంతిని ముస్లిం ఐక్యవేదిక ఆధ్వర్యంలో గురువారం ఉచిత మెగా మెడికల్ క్యాంపు నిర్వహించారు. మాజీ మంత్రి పేర్ని వెంకట్రామయ్య (నాని) తనయుడు పేర్ని కృష్ణమూర్తి హాజరై ఆజాద్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం గైనకాలజీ, ఆంకాలజీ, నెఫ్రాలజీ, యూరాలజీ, కార్డియాలజీ, డెంటల్ విభాగాలకు చెందిన ప్రముఖ డాక్టర్ల ద్వారా రూ. 5000 విలువ కలిగిన స్క్రీనింగ్ టెస్టను ఉచితంగా 200 మందికి అందజేశారు. పట్టణంలోని పేద, బలహీన వర్గాలకు చెందిన ప్రజలకు ఆరోగ్య సహాయం అందించాలనే లక్ష్యంతో ప్రతి మూడు నెలలకు ఒకసారి ఉచిత మెడికల్ క్యాంపును నిర్వహించదలచినట్లు నిర్వాహకులు తెలిపారు. ఐక్యవేదిక రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు షబా సుల్తానా, పట్టణ అధ్యక్షులు అజీమ్, జిల్లా న్యాయశాఖ కోఆర్డినేటర్ మస్తాన్, ఐక్యవేదిక మీడియా కోఆర్డినేటర్ షరీఫ్, గైనకాలజీ వైద్యురాలు డాక్టర్ శిరీష, ముస్లిం ఐక్యవేదిక ప్రతినిధులు, పాల్గొన్నారు.

నర్సాపురంలో అన్నదానం

ప్రజాశక్తి-చల్లపల్లి

మండలం లక్ష్మీపురం శ్రీ సోమేశ్వర స్వామిదేవస్థానంలో కార్తీక మాసం సందర్భంగా భక్తులకు భక్తులకు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఏఎంసీ చైర్మన్ కడవకొల్లు నరసింహారావు గురువారం ప్రారంభించారు. దేవాదాయ శాఖ ఈఓ యార్లగడ్డ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. నరసింహారావును ఘనంగా న్మానించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొల్లూరి కోటేశ్వరరావు, పీఏసీఎస్ చైర్మన్ శీరం వెంకట సత్యనారాయణ (నాని), ఎంపీటీసీ సభ్యులు మోపిదేవి ద్వారకానాథ్, నూకల హనుమాన్, సూదాని పూర్ణచంద్రరావు, యడ్ల జగదీష్, పసుపులేటి శ్రీనివాసరావు, ముచ్చు శ్రీనివాసరావు, ఖడ్గరాజు ప్రసాదరాజు, ఆలయ అభివద్ధి కమిటీ సభ్యులు, కమిటీ పెద్దలు పాల్గొన్నారు.

1000 మందికి అన్నదానం

ప్రజాశక్తి-కోడూరు

కార్తీక మాసం సందర్భంగా కోడూరు మండల పరిధిలోని బడేవారిపాలెం గ్రామంలో బడే పిచ్చియ్య ఇంటివద్ద ఉన్న ఉసిరి చెట్టుకి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామస్తుల సహకారంతో వెయ్యి మందికి అన్న సమారాధన నిర్వహించారు. గత 15 సంవత్సరాలుగా అన్నదానాన్ని నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

బల్క్‌మిల్క్ కూలింగ్ యూనిట్ ఏర్పాటుకు చర్యలు

● జాయింట్ కలెక్టర్ నుపూర్ అజయ్



ప్రజాశక్తి-విజయవాడ
జిల్లాలో బల్క్‌మిల్క్ కూలింగ్ యూనిట్ (బియంసియు),ఆటోమెటిక్ మిల్క్ కలెక్షన్ యూనిట్ (ఎయంసియు) నిర్మాణాలకు అవసరమైన భూముల కేటాయింపు పూర్తి చేశామని, నిర్మాణాలను త్వరితగతిన చేపట్టేలా చర్యలు తీసుకుంటున్నామని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ నుపూర్ అజయ్ , ఏపి డైరీ డెవలప్‌మెంట్ కో-ఆపరేటివ్ పెడరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ ఏపి అమూల్ ప్రోజెక్టు స్పెషల్ ఆఫీసర్ బాబు ఏకు వివరించారు. ఏపిడిడిసిఎఫ్‌యం డైరెక్టర్ బాబు ఏ, మార్కెటింగ్ కమిషనర్ ప్రద్యుమ్నలు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా కలెక్టర్లు, సంబంధిత శాఖల జిల్లా అధికారులతో గురువారం వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించారు. నగరంలోని కలెక్టరేట్ నుండి జాయింట్ కలెక్టర్ ఎస్ నుపూర్ అజయ్‌లు వీడియెకాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ ఎస్ నుపూర్ అజయ్ మాట్లాడుతూ జిల్లాలో 112 బల్క్‌మిల్క్ కూలింగ్ యూనిట్(బియంసియు)కు పూర్తి స్థాయిలో భూములు కేటాయింపు చేశామని, అదేవిధంగా 262 ఎయంసియులకు గాను 256 కేంద్రాలకు భూ కేటాయింపు పూర్తి చేశామన్నారు. మల్టీపర్పస్ ఫెసిలిటీ సెంటర్స్ గౌడౌన్స్ నిర్మాణాలకు సంబంధించి మూడవ దశ పనులకు భూ సేకరణ వేగవంతం చేస్తున్నామని వీటిలో 500 మెట్రిక్ టన్నుల సామర్థ్యం కలిగిన 21 గౌడౌన్‌ల నిర్మాణాలకు గాను 8 గౌడౌన్‌లకు భూముల కేటాయింపు పూర్తి చేశామని జాయింట్ కలెక్టర్ ఎస్ నుపూర్ అజయ్ తెలిపారు.



సొసైటీలో సభ్యులుగా చేర్చాలని వినతి

ప్రజాశక్తి-విజయవాడరూరల్
ఫిషర్ మెన్ కో ఆపరేటివ్ సొసైటీలో అర్హత కలిగిన వారిని సభ్యులుగా చేర్చాలని ఎన్టీఆర్ జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో జిల్లా మత్స్యశాఖ జాయింట్ డైరెక్టర్ కి వినతిపత్రం గురువారం అందించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి కోట కళ్యాణ్ మాట్లాడుతూ విజయవాడ రూరల్ మండలం పైడూరుపాడు గ్రామంలో హరిజన ఫిషర్ మెన్ కో ఆపరేటివ్ సొసైటీలో 57 మంది సభ్యులు ఉన్నారనీ, ఈ సొసైటీ గతంలో ఈలప్రోలు, రాయలపాడు, పైడూరుపాడు కలిపి సొసైటీగా ఉండేదని, దీనిని విభజించి పైడూరుపాడు సొసైటీలో 57 మందిని చేర్చారన్నారు. గతంలో ఈ సొసైటీలో పదిమంది సభ్యులు మరణించారని, వారి స్థానాల్లో వారి వారసులను సొసైటీ సభ్యులుగా చేర్చాలని కోరారు. ఇంకా అర్హులైన పేద దళిత కుటుంబాల వారిని చేర్చి వారి అభివద్ధికి కషి చేయాలని ఆర్థిక తోడ్పాటు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ తాలూరి నరసింహారావు, కోసం సుబ్బారావు, వెంకట్రామయ్య, దొప్పల రాంబాబు పాల్గొన్నారు.

18న ఎన్‌జిఒ నందిగామ తాలూకా యూనిట్ ఎన్నికలు

ప్రజాశక్తి-నందిగామ : ఎపియన్‌జివో అసోసియేషన్ పశ్చిమ కష్ణా పరిధిలో ని నందిగామ తాలూకా యూనిట్ ఎన్నికలు నవంబర్ 18 తేదీన నిర్వహించేందుకు జిల్లా అధ్యక్షులు ఎ. విద్యాసాగర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఎన్నికల అధికారి విజయవాడ సిటీ యూనిట్ అధ్యక్షులు జిల్లేపల్లి స్వామి ఎన్నికల ప్రకటన విడుదల చేశారు. నందిగామ తాలూకా యూనిట్ కు సంబంధించి ఒక అధ్యక్ష, ఒక సహ అధ్యక్ష, మూడు ఉపాధ్యక్ష, ఒక కార్యదర్శి, మూడు సంయుక్త కార్యదర్శి, ఒక మహిళ సంయుక్త కార్యదర్శి, ఒక కోశాధికారి పదవులకు నవంబర్ 18 తేదీన ఉదయం 9 గంటల నుండి 12.30గంటల వరకు నామినేషన్ల స్వీకరిస్తారన్నారు. అదే రోజు నామినేషన్లను పరిశీలించి అర్హత కలిగిన నామినేషన్ల ను ఖరారు చేస్తారు. సాయంత్రం 2 గంటలకు నామినేషన్లు ఉపసంహరణ, అనంతరం పోటిలో ఉన్న అభ్యర్థుల తుది జాబితా ను ప్రకటిస్తారు. నవంబర్ 25 తేదీ ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 3 గంటల వరకు నందిగామ ఎన్‌జిఓ హెూమ్ నందు ఎన్నికల ప్రక్రియ జరుగుతుందని, అనంతరం ఓట్లను లెక్కించి ఫలితాలను ప్రకటిస్తామన్నారు.

ఇస్త్రీబండి అందజేత

ప్రజాశక్తి - వన్‌టౌన్ : వన్‌టౌన్ బ్రాహ్మణ వీధిలో గల మాజీ మంత్రి, పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు వెలంపల్లి శ్రీనివాసరావు నివాసం వద్ద వెలంపల్లి ఫౌండేషన్ చైర్మన్ వెలంపల్లి సాయి అశ్విత ఓ పేద రజక వత్తి మహిళకి ఒక ఇస్త్రీ బండిని, పేద వద్ధుడి వైద్య ఖర్చుల నిమ్మతం ఆర్థిక సహాయం చేశారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో వివిధ డివిజన్లలో పర్యటిస్తున్న క్రమంలో ఒక రజక వత్తి మహిళ ప్రస్తుతం వున్న బండి పాడై ఇబ్బందులు పడుతున్నామని చేయూత అందించాలని, వద్ధుడు ఆరోగ్యం బాగోలేదని ఆర్థిక సహాయం చేయాలని శాసన సభ్యులు వెలంపల్లిని కోరగా వారికి గురువారం అందజేశారు. ఫౌండేషన్ సభ్యులు కొనకళ్ల విద్యాధరరావు పాల్గొన్నారు.





సమావేశంలో మాట్లాడుతున్న అధికారులు

పాసు పుస్తకాల మంజూరుకు అధికారుల హామీ

ప్రజాశక్తి -తిరువూరు : పాస్ పుస్తకాల మంజూరుకు రెవెన్యూ అధికారులు ఎట్టకేలకు స్పందించారు. 30 ఏళ్ల క్రితం ప్రభుత్వం త మకు మంజూరు చేసిన సీలింగ్ భూ ములను రెవెన్యూ రికార్డులలో నమో దుచేసి పట్టాదారు పాస్ పుస్తకాలు అంద జేయాలని తిరువూరు మండలం, ఎర్రమాడు గ్రామానికి చెందిన దళితు లు ఆర్ డిఓ, తహశీల్దార్ కార్యాలయా ల ముందు సిపిఎం ఆధ్వర్యంలో చేసిన ఆందోళనకు ఫలితం దక్కింది. ఆర్ డిఓ ఆదేశాలతో తహశీల్దార్ సురేష్ బాబు రెవెన్యూ సిబ్బందితో కలిసి ఎర్రమాడు గ్రామ సచివాలయంలో సిపిఎం నాయకుల, గ్రామ పెద్దలతో కలిసి దళితులతో గురువారం సమావే శం నిర్వహించారు. క్షేత్ర స్థాయిలో విచారణ జరిపించి అర్హులలైన ప్రతి ఒక్కరిని రెవెన్యూ రికార్డులలో నమో దుచేసి, పట్టాదారు పాస్ పుస్తకాలు మంజూరు చేస్తామని తహశీల్దార్ హామీయిచ్చారు. ఈకార్య క్రమంలో ఆర్ఐ శిరీషా, విఆర్వో జమలయ్య, సర్పంచ్ బొర్రా మాధవి, సర్వేయర్ బి.దుర్గారావు, సిపిఎం మండల కార్య దర్శి సాంబారు వెంకటేశ్వర్లు, నాయకు లు బి.జె.సుందరరావు, ఎం.ప్ర భాకర రావు, వైసిపి నాయకులు బొర్రా మోహనరావు, కావూరి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

మైలవరం సర్వ సభ్య సమావేశం

ప్రజాశక్తి-మైలవరం
మైలవరం మండల పరిషత్ సర్వసభ్య సమావేశం స్థానిక ఎంపీడీఓ కార్యాల యంలో గురువారం ఎంపీడీవో ఆద్వర్యంలో ఎంపీపీ ఇస్తావాత్ ప్రస్సన్నరాణీ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఇస్తావతు ప్రస్సన్నరాణీ మాట్లాడుతూ అభివృద్ధి పనులకు సంబంధించి మండలంలో చేపట్టిన భవన నిర్మాణ పనులను వేగవంతం చేయాలని సూచించారు. ఈకార్యక్ర మంలో జడ్పీటీసీ సర్నాల తిరుపతిరావు, ఏఎంసీ చైర్మన్ అప్పిడి సత్యనారాయణరెడ్డి, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, వివిధ శాఖాల అధికారులు పాల్గొన్నారు.



కరపత్రాలు అందిస్తున్న ఎమ్మెల్యే ఉదయభాను

సంక్షేమ పథకాలతో సుపరిపాలన : ఎంఎల్‌ఎ

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: జగ్గయ్యపేటలోని 6వ సచివాలయం పరిధి 17వ వార్డ్‌లో గురువారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. శాసనసభ సభ్యులు సామినేని ఉదయభాను ఆధ్వర్యంలో ప్రజలకు కరపత్రాలు పంచుతూ ప్రభుత్వం పథకాలను వివరించారు. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ సంక్షేమ ఫలాలు అందాలనే లక్ష్యంతోనే ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి సుపరిపాలనను అందిస్తున్నారని అన్నారు. ఈ సందర్భంగా కాగితాల బజార్ నందు స్థానికులు పలు సమస్యలను ఉదయభాను దష్టికి తీసుకొని రాగా ఆయా శాఖల అధికారులతో మాట్లాడి ఆ సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, మాజీ చైర్మన్ అక్బర్, చైర్మన్లు తుమ్మల ప్రభాకర్, హాఫీజున్నిసా ఫిరోజ్ ఖాన్, పట్టణ అధ్యక్షులు ఆకుల శ్రీకాంత్ బాజీ, యువజన అధ్యక్షులు ఆవాల భవాని ప్రసాద్, అనుబంధ విభాగాల అధ్యక్షులు, పట్టణ మున్సిపల్ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

రిలయన్స్ స్మార్ట్ ప్రారంభం

ప్రజాశక్తి-నందిగామ : నందిగామలోని రైతుపేట లో నూతనంగా ఏర్పాటు చేసిన రిలయన్స్ స్మార్ట్ పాయింట్‌ను శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్‌రావు గురువారం ప్రారంభించారు. అనంతరం స్టోర్ ను సందర్శించి నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ కమిషనర్ డాక్టర్ జయరాం జయరాం, ఏఈ ఫణి శ్రీనివాస్ ,స్థానిక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మహమ్మద్ మస్తాన్, చల్లా బ్రహ్మేశ్వరరావు, దాసు, గుడివాడ సాంబశివరావు, కపారావు, శివ నాగేశ్వరరావు పాల్గొన్నారు.

ఎలక్ట్రికల్ యాక్సిడెంట్ల నివారణకు చర్యలు

● విద్యుత్ అధికారులయిఅ ఎస్‌ఇ శివప్రసాదరెడ్డి ఆదేశం



అధికారులతో మాట్లాడుతున్న ఎస్‌ఇ శివప్రసాదరెడ్డి

ప్రజాశక్తి-విజయవాడ
ఉమ్మడి కృష్ణాజిల్లాలో ఎలక్ట్రికల్ యాక్సిడెంట్లు నిర్మూలనకు తగిన చర్యలు తీసుకోవాలని ఎపిసిపిడిసిఎల్ ఆపరేషన్ సర్కిల్-విజయవాడ సూపరింటెండింగ్ ఇంజినీరు (ఎస్‌ఇ) ఎం శివప్రసాదరెడ్డి అధికారులను ఆదేశించారు. జిల్లాలోని విద్యుత్‌శాఖ అధికారులతో గురువారం ఎస్‌ఇ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌ఇ శివప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో ఎలక్ట్రికల్ యాక్సిడెంట్లు జరగకుండా అధికారులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలోని 33 కెవి, 11 కెవి , ఎల్‌టి లైన్లను తనిఖీ చేసి, లైన్ల మరమ్మతులను ఈ నెలాఖరులోపు పూర్తి చేయాలిన అధికారులను ఆదేశించారు. వ్యవసాయ వినియోగదారులకు, ఆక్వారైతులకు, నూతనంగా భవనాలు నిర్మించుకునే వారికి, ఇతర విద్యుత్ వినియోగదారులకు విద్యుత్ ప్రమాదాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్ల వైఫల్యాలను తగ్గించాలని కోరారు. జగనన్న కాలనీల్లోని ఇళ్లకు విద్యుత్ సర్వీసులను వెంటనే రిలీజ్ చేయాలని ఆదేశించారు. విద్యుత్ చౌర్యం జరగకుండా వారానికి రెండు సార్లు సర్వీసులను తనిఖీ చేయాలని స్పెషల్ రైడ్స్ నిర్వహించాలని అన్నారు. విద్యుత్ చౌర్యం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. విద్యుత్ బకాయిలను వసూలు చేసి, సంస్థ మనుగడకు తోడ్పడాలని అధికారులను కోరారు. ప్రజలు కూడా సకాలంలో బిల్లులు చెల్లించి సంస్థ మనుగడకు సహాయపడాలని కోరారు. విద్యుత్ అంతరాయాలను తగ్గించి, ప్రజలకు నాణ్యమైన విద్యుత్‌ను సరఫరా చేయాలని అధికారులను ఆదేశించారు. విద్యుత్ వినియోగదారుల సమస్యలు తెలుసుకొని వాటిని త్వరితగతిన పరిష్కరించడానికి "డయిల్ యువర్ ఈఈ" కార్యక్రమాన్ని నిర్వహించాలని ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లను ఎస్‌ఇ కోరారు. ఈ సమావేశంలో ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ -టెక్నికల్ యు హనుమయ్య, సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ ఎల్ఎస్ఎస్ ప్రసాద్, ఇతర ఇంజినీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి
జిల్లా వార్తలు 5
శుక్రవారం 11 నవంబర్ 2022

గ్రామాల్లో అభివృద్ధికి ప్రాధాన్యత : జోగి

ప్రజాశక్తి-పెడన

వాలంటీర్ వ్యవస్థ ద్వారా గ్రామాల్లో ప్రజలు అందరూ సులభంగానే ప్రభుత్వ సేవలను పొందుతున్నారని తద్వారా గ్రామీణాభివద్ధి సాధ్యం అవుతుందని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ విశ్లేషించారు. పెడన నియోజవర్గంలోని కొంకేపూడి, ఈదుమూడి, కట్లపల్లి గ్రామాల్లో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో గురువారం



వృద్ధుడితో మాట్లాడుతున్న మంత్రి జోగి రమేష్

ఆయన పాల్గొని మాట్లాడారు. మహాత్మా గాంధీజీ చెప్పినట్లుగా పల్లెటూర్లు దేశానికి పట్టుకొమ్మలు అనే మాటలను ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అక్షరాల అమలు చేస్తున్నారన్నారు. తొలుత ఆయన కొంకేపూడి



స్థానికులతో ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు మాటామంతి

గ్రామంలో చలపాటి ముసలయ్య, మోర్ల లక్ష్మి, ఉప్పలపాటి సోమయ్య, వీరంకి వనజక్షమ్మ, గరికిముక్కు నాగమణి, చుక్క జయరాజు, పల్లెకొండ కుమారమ్మ, జల్దుల వెంకటేశ్వరరావు, నందమూరి నాగమ్మ, తదితరుల ఇళ్లకు వెళ్లి పరామర్శించారు. ఆయా కుటుంబ సభ్యుల క్షేమ సమాచారాలు కనుక్కొని వారు ప్రభుత్వపరంగా పొందుతున్న సంక్షేమ పథకాలను చదివి వినిపించారు. వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వృద్ధ దంపతులు కాగిత నారాయణరావు, గంగమ్మలకు రూ.5000 ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం కొంకేపూడి శివారు గ్రామాలైన ఈదుముడి, కట్లపల్లి గ్రామాలకు కాలినడకన బయలు దేరారు. అంకెం వీర రాఘవమ్మ, మోదుమూడి చిన్న వెంకటేశ్వరరావు, పామర్తి వరలక్ష్మి, పరస నాగకుమారి, మోదుమూడి బాలచంద్రన్



సమస్యలను తెలుసుకుంటున్న ఎమ్మెల్యే వల్లభనేని వంశీమోహన్

నరసింహమూర్తి, పామర్తి కొండేశ్వరరావు, బుర్ర వెంకటేశ్వరమ్మ, రాజులపాటి శ్రీనివాసరావు, కాగిత అనసూయమ్మ తదితరులు ఇళ్లకు వెళ్లి వారికి అందిన ప్రభుత్వ పథకాల గూర్చి వివరించారు. పెడన మార్కెట్ కమిటీ చైర్మన్ గరికిపాటి చారుమతి రామానాయుడు, ఎంపీపీ రాజులపాటి వాణి అచ్యుతరావు, సర్పంచ్ దావు భైరవ లింగం, మండల పార్టీ అధ్యక్షుడు కొండవీటి నాగబాబు, కార్యదర్శి పామర్తి సాంబశివరావు, బీసీ సెల్ అధ్యక్షుడు బెజవాడ నాగబాబు,కౌన్సిలర్ బళ్ళా గంగయ్య, గూడూరు జెడ్పీటీసీ వేముల సురేష్, వైస్ ఎంపీపీ పరస రాజేష్, నడపూరు సర్పంచ్ సింగంశెట్టి రాంబాబు, వర్కింగ్ ప్రెసిడెంట్ లోయ ఆంజనేయులు, ఎంపీటీసీ సభ్యుడు దావు శ్రీనివాసరావు, కోడూరు శ్రీనివాసరావు, యుగంధర్, శొంఠి ప్రభుస్వామి, తమ్ము శ్రీనివాస్, పరస రాజేష్, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మీకే సమస్య వచ్చినా నేనున్నా : వంశీ

ప్రజాశక్తి-గన్నవరం

ప్రజలకు ఏ కష్టమొచ్చినా తీర్చడానికి.. అండగా ఉండేందుకు.. నేనున్నా...అన్న విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తు పెట్టుకోవాలని ఎమ్మెల్యే డాక్టర్ వల్లభనేని వంశీమోహన్ కోరారు. తాను ఉన్నంతకాలం గన్నవరం నియోజకవర్గ ఎమ్మెల్యేగా గెలిచేది కూడా తానేనని ధీమా వ్యక్తం చేశారు. ఎవరెన్ని విమర్శలు చేసినా అంతిమంగా తన వైపే నడుస్తారని వైసీపీ జెండా గన్నవరం గడ్డపై ఎగురవేయడం ఖాయమన్నారు. గురువారం గన్నవరం రామ్‌నగర్, సొసైటీ పేట ఏరియాలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని వంశీ ఉత్సాహంగా నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి తలుపు తట్టి మరీ ప్రజలతో మాట్లాడారు. రెండేళ్లలో ప్రభుత్వం నుంచి పొందిన పథకాలను తెలియజేస్తూ బుక్ లెట్లు అందజేశారు. ఇంకేమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకుని తన పుస్తకంలో రాసుకున్నారు. పలువురు పేదలకు ఆర్థిక సహాయాలు అందించారు. ఈ సందర్భంగా వంశీ మాట్లాడుతూ గన్నవరం పట్టణంలో అంతర్గత డ్రైనేజీ నిర్మాణానికి రూ.ఐదు కోట్లతో ప్రణాళికలు రూపొందించామన్నారు. ప్రభుత్వం నుండి నిధులు మంజూరైన వెంటనే పనులు ప్రారంభించి పట్టణంలో డ్రైనేజీ సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. సిపిఎం పంచాయతీ వార్డు మెంబర్ ఉదయభాస్కరరావు పలు సమస్యలను ఎమ్మెల్యే వంశీ దష్టికి తీసుకొచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అనగాని రవి, జెడ్పీటీసీ సభ్యురాలు ఏఈ రాణి, వైస్ ఎంపీపీ కొమ్మరాజు సుధీర్, ఎంపీటీసీ సభ్యులు మద్దినేని వెంకటేశ్వరరావు, సర్పంచ్ నిడమర్తి సౌజన్య నాగేశ్వరరావు, అధికారులు పాల్గొన్నారు. **నాగాయలంక :** నాగాయలంక గ్రామ సచివాలయం-1 పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో గృహలకు వెళ్లి వారికి అందిన లబ్ధిని అవనిగడ్డ శాసనసభ్యులు సింహాద్రి రమేష్‌బాబు వివరించారు. ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన హామీల్లో సిఎం వైఎస్ జగన్ 98 శాతం పూర్తిచేశారన్నారు. జగనన్న పాలనలో ప్రజలందరూ సంతోషంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, వైసీపీ నాయకులు, సచివాలయం సిబ్బంది, వివిధ శాఖల అధికారులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



పట్టాలు అందుకున్న పేదలతో ఎమ్మెల్యే డాక్టర్ వంశీ

పేదలకు ఇళ్ల పట్టాల పంపిణీ

ప్రజాశక్తి-గన్నవరం

గన్నవరం మండలం వీరపనేనిగూడెం గ్రామంలోని కొండ పోరంబోకు స్థలాల్లో నివాసాలు ఏర్పర్చుకుని గత 40 సంవత్సరాలుగా నివశిస్తున్న 64 మంది నిరుపేదలకు శాసనసభ్యులు డాక్టర్ వల్లభనేని వంశీ ఫిజికల్ పొజిషన్ పట్టాలు పంపిణీ చేశారు. కొద్ది రోజుల క్రితం ఎమ్మెల్యే వంశీ గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా వీరపనేనిగూడెం గ్రామంలో పర్యటించిన సందర్భంగా ఆయా నిరుపేదలు ఆయన్ను కలిసి తాము గత 40 సంవత్సరాలుగా నివాసం ఉంటున్నప్పటికీ తమవద్ద ఏవిధమైన కాగితపూర్వక ఆధారాలు లేవని, భవిష్యత్తు అవసరాల దృష్ట్యా తమకు ఫిజికల్ పొజిషన్ సర్టిఫికెట్లు మంజూరు చేయించాల్సిందిగా కోరారు. వెంటనే స్పందించిన ఆయన సర్టిఫికెట్ల జారీకి రెవెన్యూ అధికారులను ఆదేశించారు. జారీ చేసిన పత్రాలను ఎమ్మెల్యే వంశీ గన్నవరం పట్టణంలో గురువారం పంపిణీ చేశారు. తమ సమస్యపై వెంటనే స్పందించిన ఎమ్మెల్యే వంశీకి ఆయా నిరుపేదలు కృతజ్ఞతలు తెలిపారు.

ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి-పెదపారుపూడి

మండలంలోని దూళవానిగూడెంలో క్రీస్తు సంఘం ఆధ్వర్యంలో లవ్ అండ్ కంపేషన్ మినిస్ట్రీస్ సౌజన్యంతో బ్రదర్



శిబిరంలో వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్ సుజిత్‌ప్రేమ్

సుజిత్ ప్రేమ్ పర్యవేక్షణలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. అన్ని వ్యాధులకు సంబంధించిన వైద్యులు డాక్టర్ గోర్జి పృథ్వీ, డాక్టర్ ఎస్ సత్యనారాయణలు సుమారు 105 మంది రోగులను పరీక్షించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బ్రదర్ సుజిత్ ప్రేమ్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఉచితంగా అందించే వైద్య సేవలను గ్రామీణ ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గుడివాడ రోటరీ క్లబ్ అధ్యక్షులు ఎం.రమణమూర్తి, ట్రెజరర్ జి.కిరణ్ బాబు ముఖ్య అతిథులుగా పాల్గొని శిబిరాన్ని ప్రారంభించారు.

సంక్లిష్టమైన గుండె ఆపరేషన్ విజయవంతం

ప్రజాశక్తి-గన్నవరం

సంక్లిష్టమైన గుండె ఆపరేషన్‌ను విజయవంతంగా పూర్తిచేసి ఓ రోగి ప్రాణాలు కాపాడామని చిన్న ఆవుటపల్లి డాక్టర్ పిన్నమనేని సిద్ధార్థ వైద్య కళాశాల డైరెక్టర్ జనరల్ డాక్టర్ చదలవాడ నాగేశ్వరరావు తెలిపారు. గురువారం ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మచిలీపట్నం నగరానికి చెందిన రూపాదేవి (30) సుమారు ఏడాదిన్నర కాలం నుంచి తీవ్రమైన ఆయాసం, గుండెదడ, నొప్పితో బాధ పడుతూ మందులు వాడుతున్నారని తెలిపారు. గుండె నిపుణులు కొన్ని పరీక్షలు చేసి ఆమె



మాట్లాడుతున్న చదలవాడ నాగేశ్వరరావు

తీవమైన గుండెజబ్బు ఉన్నదని, ఆపరేషన్ క్లిష్టమైనదని తెచ్చి తేల్చి మందుల వాడుకోవాల్సిందిగా ఇచ్చిన సలహాతో మందులు వాడుతున్నారని చెప్పారు. ఆమె జబ్బు మందులతో తగ్గక పోగా, తీవ్రమై కొంతమంది పేషంట్ల సలహా మేరకు తమ ఆసుపత్రికి వచ్చారన్నారు. హాస్పటల్ కార్డియాక్ సర్జరీ విభాగంలో ప్రెమ్స్ కార్డియాలజీ, రేడియాలజీ నిపుణుల పరీక్షల ద్వారా ఆ జబ్బుని యాన్యులో అయారిక్ ఎక్టేషియాగా గుర్తించినట్లు చెప్పారు. బృహద్దముని ఏన్యురిజమ్, గుండె ఎడవువైపున ఉన్న కవాటం లీక్, జతరిక పెరుగుదల, క్షణత ఉన్నట్లుగా నిర్ధారించినట్లు వివరించారు. పేషంట్‌ను ఆసుపత్రిలో జాయిన్ చేసి రెండు వారాలు గుండె ఫెయిల్యూర్ అంశాలను పరిశీలించారన్నారు. ఆ తర్వాత ఓపెన్ సర్జరీ ద్వారా గుండె ఎడమవైపు పాడై పోయిన కవాటం, సృహద్ధమని ఏమ్యారిజన్‌ని హృత్రిమమైన కవాటం, ట్యూబ్ గెస్ట్ ద్వారా గుండె శస్త్రచికిత్సని విజయవంతంగా పూర్తి చేశారని తెలిపారు. కార్డియాలజీ విభాగం ఇన్‌ఛార్జి డాక్టర్ కోలా శ్రీనివాసరావు మాట్లాడుతూ రూపాదేవి జబ్బు పుట్టుకతో వచ్చిన లోపమైన మార్ఫాన్ సింర్రోమ్‌లో ఒక అంశమని పేర్కొన్నారు. పుట్టుక నుండి పెరుగుదలలో కూడా ఎడమ వైపు కర్ణిక కవాటం , బీహద్దమని ఏన్యూరిజం వల్ల ఈ రోగికి సంక్లిష్టమైన గుండె సమస్య ఏర్పడిందని వివరించారు. సుమారు 7 గంటల పాటు వైద్యులు శ్రమించి గుండె ఆపరేషన్ విజయవంతం చేసి రోగి ప్రాణాలు కాపాడినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి ఎస్ ఎన్ మూర్తి, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ అనిల్ కుమార్ పాల్గొన్నారు.



పురస్కారాన్ని అందుకున్న డాక్టర్ విజయలక్ష్మికి ఘన సత్కారం


డాక్టర్ విజయలక్ష్మికి బ్రౌన్ సాహితీ పురస్కారం

ప్రజాశక్తి-గుడివాడ

తెలుగు భాషాభివృద్ధికి ఆంధ్ర భాషోద్ధారకుడు, చార్లెస్ ఫిలిప్‌బ్రౌన్ చేసిన సేవలు చిరస్మరణీయమాని రూరల్ ఎంపిపి గద్దే పుష్పరాణి అన్నారు. గురువారం స్థానిక షా గులాబ్‌చంద్ ప్రథమశ్రేణి గ్రంథాలయంలో తెలుగు భాషా సమితి అధ్వర్యంలో సిపి బ్రౌన్ 224వ జయంతి వేడుకలు నిర్వహించారు. ఎంపిపి పుష్పరాణి మాట్లాడుతూ వేమన పద్యాలను ఆంగ్లభాషలోకి అనువదించిన బ్రౌన్ తెలుగు భాషాకు ఎంతగోన్ కృషి చేశారన్నారు. తెలుగు సాహిత్యం అభివృద్ధికి విజయలక్ష్మి ఎంతగానో కృషిచేస్తున్నారని వివరించారు. పలు అవార్డులు, పురస్కారాలను సైతం అందుకున్నారన్నారు. అనతరం ప్రొఫెసర్ డాక్టర్ మండవ విజయలక్ష్మికి బ్రౌన్ 2022 సాహితీ పురస్కారం అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు భాషా సమితి సమన్వయకర్త డిఆర్‌బి ప్రసాద్, గ్రంథాలయ అధికారిణీ కె.రామదేవి, సాహితీ వేత్తలు బివివి రమణ, డి.ఆనందమోహనబోసు, అవిరినేని వెంటేశ్వరరావు, సిహెచ్ శ్రీదేవి, ఆర్.వేణుబాబు, ఆర్‌కె రెడ్డి, నవీన్, సురేష్ మోహనబాబు, గ్రంథాలయ సిబ్బంది శాంతి, రవిచంద్ర, ప్రవల్లిక తదితరులు పాల్గొన్నారు.

ఏడో వార్డులో కొడాలి నాని పర్యటన

గుడివాడ : స్థానిక 7వ వార్డులో గురువారం గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో మాజీ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు (నాని) అధికార యంత్రాంగంతో కలిసి ఇంటింటికి తిరుగుతూ ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. పలువురు మహిళలు త్రాగునీరు, పెన్షన్లు, టిడ్కో గృహలు, శానిటేషన్ తదితర సమస్యలను కొడాలి నాని దృష్టికి తీసుకు వచ్చారు. అనంతరం రూ.14లక్షలతో నిర్మించే సిసి రోడ్డు, డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మండలి హనుమంతరావు, పాలేటి చంటి, పలు శాఖల ప్రభుత్వ అధికారులు, సచివాలయం సిబ్బంది, పాల్గొన్నారు.



స్థానికులతో మాట్లాడుతున్న కొడాలి శ్రీ వెంకటేశ్వరరావు (నాని)

రేపు జాతీయ లోక్‌అదాలత్

పెండింగ్‌లో 970 ఫిర్యాదులు

ప్రజాశక్తి - విజయవాడ ప్రతినిధి

నేషనల్ లోక్ అదాలత్ ఫర్ కన్స్యూమర్స్ కేసుల పరిష్కారంలో భాగంగా ఈనెల 12న విజయవాడ సిటీ సివిల్ కోర్టు సమీపంలోని ఇరిగేషన్ కార్యాలయ ప్రాంగణంలో గల జిల్లా వినియోగదారుల కమిషన్ కోర్డు-2 హాలులో లోక్ అదాలత్ నిర్వహించనున్నారు. ఈ కమిషన్ కోర్టు-2 పరిధిలో సుమారు 970 కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. ఈలోక్ అదాలత్‌లో జిల్లా వినియోగదారుల కమిషన్ అధ్యక్షులు నేలపూడి చిరంజీవి, సభ్యులు ఎవి.రమణ, కె.శశికళ సమక్షంలో ఇరుపక్షాలకు మధ్యవర్తిత్వం వహించి సుమారు 70 వినియోగదారుల కేసుల పరిష్కారానికి కృషి చేస్తారు. ఉదయం 10:30 నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు, తిరిగి 2.30 నుండి సాయంత్రం 5 గంటల వరకు లోక్‌అదాలత్ జరుగుతుంది.

రౌడీ షీటర్ హత్య

రెండు రోజులక్రితం ఘటన

ప్రజాశక్తి - భవానీపురం : విజయవాడ భవానీపురం అవుట్ ఏజెన్సీ అంబేద్కర్ కాలనీలో ఓ రౌడీ షీటర్ హత్యకు గురైన సంఘటన గురువారం రాత్రి వెలుగుచూసింది. వాంబే కాలనీకి చెందిన పోకూరి రమేష్ (39)ను భవానీపురంనకు చెందిన మరో రౌడీషీటర్ రెండు రోజుల క్రితం హత్య చేసినట్లు సమాచారం. రెండు రోజులుగా మతదేహం పక్కనే నిద్రపోతున్నట్లు తెలిసింది. దుర్వాసన రావడంతో స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. భవానీపురం పోలీసులు ఘటనాస్థలాన్ని పరిశీలించారు. మతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. హత్య గల కారణాలు తెలియాల్సి ఉంది. రమేష్‌పై భవానీపురం పోలీసుస్టేషన్లో కూడా రౌడీషీటు ఉంది.

మొదటి పేజీ తరువాయి

కొత్త రైతుబజార్లపై రాజకీయ 'గద్దలు'

కార్పొరేటర్లకు ఒకటి రెండు షాపులను కేటాయించి మిగిలిన షాపులను బహిరంగ మార్కెట్లో టోకుగా విక్రయానికి పెట్టినట్లు తెలిసింది. "మేమే ఎంతైనా వసూలు చేసుకుంటాం...మీరు చూస్తూ ఊరుకోవడమే...జోక్యం చేసుకుంటే ఇక అంతే" అంటూ ఓ నియోజకవర్గానికి చెందిన ప్రజాప్రతినిధి మార్కెటింగ్‌శాఖ అధికారులను సైతం హెచ్చరించినట్లు తెలిసింది. ఈ విషయాన్ని ఆ శాఖకు చెందిన అధికారులు జిల్లా ఉన్నతాధికారి దృష్టికి తీసుకెళ్లినా రాజకీయ వత్తిడిరీత్యా ఏమీ చేయకుండా మిన్నకుండిపోవాల్సిన పరిస్థితి ఏర్పడినట్లు తెలిసింది. రైతు బజార్లలో షాపులు పొందేందుకు కూరగాయలు, ఆకుకూరలు పండించే రైతులు విఆర్‌ఒల వద్ద సర్టిఫై చేయించుకొని మార్కెటింగ్‌శాఖ అధికారుల వద్ద నుంచి అధికారిక గుర్తింపు కార్డు పొందాల్సి ఉంటుంది. కానీ ఇక్కడ అవేవి అమలు జరగడంలేదని తెలిసింది. దీంతో రైతు బజార్లలో అర్హులకు షాపులు దక్కకుండా పోతున్నట్లు తెలిసింది.

ప్రజాపంపిణీ వ్యవస్థ పనితీరుపై తనిఖీలు

తెలిపారు. ఎక్కడైనా అక్రమాలు జరిగితే రాష్ట్ర ఆహార కమిషన్ వాట్సాప్ 9490551117 నెంబరుకు స్పష్టమైన ఆధారాలతో ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. తొలుత ఆయన పెనమలూరు మండలం పోరంకి మెయిన్ జడ్పీ ఉన్నత పాఠశాల, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలు సందర్శించి తనిఖీలు నిర్వహించారు. పోరంకి గ్రామంలో రేషన్‌షాపులు, రేషన్ డెలివరీ వాహనాలు తనిఖీ చేశారు. పోరంకిలో అంగన్వాడీ కేంద్రాలు తనిఖీ చేశారు. ఈ పర్యటనలో డిఎస్‌ఓ పార్వతి, డిఇఓ హెరా సుల్తానా, ఐసిడిఎస్ పీడీ ఎస్.సువర్ణ, సాంఘిక సంక్షేమశాఖ డీడీ సరస్వతి, బిసి సంక్షేమశాఖ డీడీ లక్ష్మీ దుర్గా, ఆహార కమిషన్ కార్యాలయ అధికారి పి.సురేష్ పాల్గొన్నారు. అలాగే మోపిదేవి గురుకుల పాఠశాలను విజయ్ ప్రతాప్ రెడ్డి పరిశీలించారు. విద్యార్థులు తినే ఆహారాన్ని రుచి చూశారు. అనంతరం ఆశ్రమ పాఠశాల వసతి గహాన్ని సందర్శించారు. పాఠశాల ప్రిన్సిపాల్ కె.వీర రవి, వసతి గహం వార్డెన్ లంకేశ్వరరావు పాల్గొన్నారు. చల్లపల్లిలోని సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల పాఠశాలను కూడా ఆయన సందర్శించారు. విద్యార్థులతో ముచ్చటించారు. వసతి గహంలోని మౌలిక సదుపాయాలపై విద్యార్థులను అడుగు తెలుసుకున్నారు. ఆహారం మెనూ వివరాలపై ఆరా తీశారు. తొలుత వక్కలగడ్డలోని రేషన్ దుకాణంలో తనిఖీ చేశారు.

కార్మిక చట్టాల పునరుద్ధరణకు ఐక్య ఉద్యమం

బోర్డు చైర్మన్, ఫెడరేషన్ అఖిల భారత ప్రధాన కార్యదర్శి వి.శశికుమార్, సిఐటియు జాతీయ కార్యదర్శి ఎం.సాయిబాబు, ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిల్లి నరసింహారావు మాట్లాడారు. సిఐటియు కృష్ణాజిల్లా అధ్యక్షులు చౌటపల్లి రవి, ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.వి.గోపాలరావు, జిల్లా నాయకులు సనకా సుబ్బారావు, తమ్మిశెట్టి లక్ష్మణరావు, రాజనాల రాజేష్ మురాల కోటమ్మ, కొండ, నాగమల్లేశ్వరరావు, ఆర్‌సిపి రెడ్డి, మండలి సత్యనారాయణ, జె.జేమ్స్ తదితరులు పాల్గొన్నారు.

భారీ ర్యాలీ

ఎపి బిల్డింగ్ అండ్ అదర్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర 7వ మహాసభ గుడివాడలోని జివిఆర్ కళ్యాణమండపం (దామరపు సుబ్బన్న నగర్)లో గురువారం ఘనంగా ప్రారంభమయ్యాయి. తొలుత ఫెడరేషన్ వ్యవస్థాపకులు దామరపు సుబ్బన్న చిత్రపటానికి నేతలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మహాసభ సందర్భంగా సాయంత్రం గుడివాడలో భారీ ర్యాలీ, బహిరంగ సభ నిర్వహించారు. రాష్ట్ర నలుమూలల నుంచి వచ్చిన భవన నిర్మాణ కార్మికులు ప్లకార్డులు, ఫెడరేషన్ పతాకాలను చేతబట్టి ప్రదర్శనలో పాల్గొన్నారు. డబ్బు కళాకారులు, తీన్‌మార్ వాయిద్యాలు అలరించాయి. ప్రజానాట్యమండలి కళాకారులు ఆలపించిన విప్లవ గీతాలు ఆలోచింపజేశాయి. బహిరంగ సభలో నేతల ప్రసంగాలు కార్మికులను ఉత్తేజ పరిచాయి.

సృజనాత్మకతకు యువజనోత్సవాలు దోహదం

ప్రదర్శించిన కూచిపూడి భరతనాట్యం నృత్యాలు అలరించాయి. ఈకార్యక్రమంలో నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ అవుతు శ్రీ శైలజారెడ్డి, గౌడ కార్పొరేషన్ చైర్‌పర్సన్ మాధు శివరామకృష్ణ, బట్రాజ్ కార్పొరేషన్ చైర్‌పర్సన్ కూరపాటి గీతాంజలి దేవి, స్థానిక కార్పొరేటర్ కొండాయగుంట మల్లేశ్వరి, స్టెప్ కృషి కమిషనర్ రామకృష్ణ, జిల్లా యువజన సంక్షేమ శాఖాధికారి యు.శ్రీనివాసరావు, కళాశాల ప్రిన్సిపాల్ గోవిందరాజులు పాల్గొన్నారు.

అరుణ మిల్లర్‌కు బుద్ధప్రసాద్ అభినందన

ప్రజాశక్తి-అవనిగడ్డ

అమెరికాలోని మేరీ ల్యాండ్ లెఫ్టినెంట్ గవర్నర్‌గా అరుణ మిల్లర్ గెలుపొందడం అభినందనీయమని మాజీ ఉపసభాపతి మండలి బుద్ధ



బుద్ధప్రసాద్‌ను సత్కరిస్తున్న అరుణమిల్లర్

ప్రసాద్ కొనియాడారు. మేరీ ల్యాండ్ హౌస్ ఆఫ్ డెలికేట్(శాసన సభ్యురా లు) గా గెలుపొందిన తొలి భారతీయ అమెరికన్‌గా ఘనత సాధించారని పేర్కొన్నారు. 2010 నుండి దాదాపు 8 సంవత్సరాల పాటు మేరీ ల్యాండ్ హౌస్ ఆఫ్ డెలిగేట్స్ సభ్యురాలుగా ఉన్నారన్నారు. మేరీ ల్యాండ్‌లో తనకు తెలుగు వారు సత్కార సభ ఏర్పాటు చేస్తే ఆమె వచ్చి పాల్గొన్నారని తెలిపారు. 2017లో అమరావతిలో జాతీయ మహిళా పార్లమెంట్ సమావేశాలు జరిగినప్పుడు విజయవాడకు వచ్చారని సందర్భంలో ఆమెను కలిసే అవకాశం కల్గిందన్నారు.

మహనీయుడు సిపి బ్రౌన్

అవనిగడ్డ : బ్రిటీష్ వ్యక్తి అయినా తెలుగు సాహిత్యాన్ని పెంపొందించిన మహనీయుడు సి పి బ్రౌన్ అనీ, ఆయన చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయారని మాజీ సభాపతి మండలి బుద్ధ ప్రసాద్ పేర్కొన్నారు. సిపి బ్రౌన్ జయంతిని పురస్కరించుకుని గురువారం అవనిగడ్డ గాంధీ క్షేత్రంలో ఆయన చిత్రపటానికి బుద్ధప్రసాద్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వేమన యూనివర్శిటీలో ఆయన విగ్రహాన్ని తొలగించి వైఎస్ఆర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం చాలా బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కొల్లూరి వెంకటేశ్వరరావు, అన్నపురెడ్డి లక్ష్మీనారాయణ, అడపా శ్రీనివాసరావు, యలవర్తి చిన్నా, కోనపురెడ్డి చంద్రశేఖర్, మండలి రామ్మోహనరావు తదితరులు పాల్గొన్నారు

దళితులకు ఎఎంసి పదవి ఇవ్వాలి : టిడిపి

ప్రజాశక్తి-అవనిగడ్డ

దివి వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ పదవికి దళితులు పనికిరారా అంటూ టిడిపి మండల పార్టీ కార్యదర్శి కర్ర సుధాకర్ ప్రశ్నించారు. గురువారం పార్టీ కార్యాలయం వద్ద విలేకరులతో మాట్లాడారు. ఎఎంసి కాల పరిమితి ముగిసి 8 నెలలు అవుతున్నా నూతన కమిటీ ఏర్పాటు చేయకపోవడం వైసిపి ప్రభుత్వ పనితీరుకు నిదర్శనమని పేర్కొన్నారు. ఛైర్మన్ పదవిని ఎస్సీలకు రిజర్వ్ చేశారనీ, ఆ పదవిని వారికి కట్టబెట్టడం ఇష్టం లేకే స్థానిక శాసనసభ్యులు ఛైర్మన్ పదవిని జనరల్ కు కేటాయించడం కోసం 8 నెలల నుండి ప్రయత్నం చేస్తున్నారని పేర్కొన్నారు. ఈసమావేశంలో టిడిపి మండల కార్యదర్శి కర్ర సుధాకర్ పాల్గొన్నారు.

10 శాతం రిజర్వేషన్‌ను స్వాగతించాలి : లంకిశెట్టి

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్

సుప్రీంకోర్టు ఇచ్చిన అగ్రవర్ణాల 10 శాతం రిజర్వేషన్ రాజకీయాలకతీతంగా అందరూ స్వాగతించాలని మచిలీపట్నం బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు న్యాయవాది లంకిశెట్టి బాలాజీ అన్ని రాజకీయ పార్టీలకు విజ్ఞప్తి చేశారు. గురువారం మచిలీపట్నంలో లంకిశెట్టి మాట్లాడారు. ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న అగ్రవర్ణాల 10 శాతం రిజర్వేషన్ తీర్పు న్యాయవ్యవస్థలో సువర్ణాక్షరాలతో లిఖించబడిందని పేర్కొన్నారు.

ట్రాఫిక్‌కు ఇబ్బందులు కలిగించొద్దు : ఎస్ఐ

ప్రజాశక్తిఠ-పెడన

ట్రాఫిక్‌కు ఇబ్బందులు కల్గిస్తే చర్యలు తప్పబోవని పెడన ఎస్ ఐ రవిచంద్రకుమార్ అన్నారు. గురువారం సాయంత్రం ఆయన పట్టణంలోని ప్రధాన రహదారి పక్కన ఉన్న తోపుడు బళ్ళు, చిరు వ్యాపారాలు చేసుకునే వారికి పలు సూచనలు చేశారు. ఎస్ఐ మాట్లాడుతూ ట్రాఫిక్ కు ఇబ్బంది లేకుండా వ్యాపారం చేసుకోవాలని చెప్పారు. వాహనాలపై ఉండి దిగకుండా రోడ్డు పై వాహనాలను అడ్డగోలుగా పెట్టి కొనుగోలు చేసే వారిని ప్రోత్సహించొద్దని కోరారు.

14,15 తేదీల్లో వ్యకాస కృష్ణాజిల్లా మహాసభ

ప్రజాశక్తి-మొవ్వ

మొవ్వ మండలం కూచిపూడిలో ఈనెల 14, 15 తేదీల్లో నిర్వహించే ఎపి వ్యవసాయ కార్మిక సంఘం కృష్ణాజిల్లా ద్వితీయ మహాసభలను విజయవంతం చేయాలని ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మురాల రాజేష్ పిలుపునిచ్చారు. మొవ్వ మండలం పెదపూడి గ్రామంలోని శాంతి కాంప్లెక్స్‌లో గురువారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 14న పెదపూడిలోని వంతెన దగ్గర నుంచి భారీ ప్రదర్శన, అనంతరం శాంతి కాంప్లెక్స్‌లో బహిరంగ సభ నిర్వహిస్తామని చెప్పారు. జిల్లా అధ్యక్షులు యద్దనపూడి మధు అధ్యక్షతన జరిగే ఈ బహిరంగ సభలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.వెంకటేశ్వర్లు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు దగాని సంగీతరావు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వై.నరసింహారావు, సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఆర్.రఘు, కౌలు రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి శీలం నారాయణరావు ఆహ్వాన సంఘ అధ్యక్షులు పాగోలు రమేష్ బాబు పాల్గొంటారని వివరించారు. ఉపాధి హామీ పథకం పనులు 200 రోజులకి పెంచాలనీ, వేతనాన్ని రూ.600 చేయాలనీ, జగనన్న కాలనీల్లో మౌలిక వసతులు కల్పించాలనీ, ప్రభుత్వం పక్కా గృహానికి అందిస్తున్న రూ.1.80 లక్షలను రూ.6



సమావేశంలో మాట్లాడుతున్న మురాల రాజేష్

లక్షలకు పెంచాలని డిమాండ్‌చేశారు. పేద వ్యవసాయ కార్మికులకు కోనేరు రంగారావు కమిటీ సిఫార్సుల మేరకు మూడేసి ఎకరాల చొప్పున భూములు పంపిణీ చేయాలని డిమాండ్‌చేశారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు యద్దనపూడి మధు, కోశాధికారి శీలం నారాయణరావు, ఆహ్వాన సంఘసభ్యులు శ్యాంసన్ పాల్గొన్నారు.

అంతర్జాతీయ గణక శాస్త్ర దినోత్సవం

ప్రజాశక్తి-బంటుమిల్లి

బంటుమిల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం అంతర్జాతీయ గణక (అకౌంటింగ్) దినోత్సవం వాణిజ్య శాస్త్ర శాఖ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. కళాశాల సెమినార్ హాలులో జరిగిన ఈ



బంటుమిల్లిలో

వేడుకలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.జగన్మోహనరావు సభకు అధ్యక్షత వహించి అకౌంటింగ్ ఔన్నత్యాన్ని సవివరంగా తెలిపారు. వైస్ ప్రిన్సిపాల్ బి.దేవజయరాజు మాట్లాడుతూ జీవితంలో లెక్కలు తప్పని సరి అన్నారు. చిన్న పాండ్రాక ఎస్‌బిఐ మేనేజరు ఇ.లక్ష్మీనారాయణరావు గణిక శాస్త్రం గురించి సంక్షిప్తంగా వివరించారు. గణక శాస్త్ర విభాగాధిపతి ఆర్.హేమమాలిని దేవి జంట పద్దు విధానానికి రూపకల్పన చేసిన లుకాఫాసియోలి సేవను కొనియాడారు.అకౌంటింగ్ శాస్త్ర అధ్యాపకురాలు వి.జోత్స్న అకౌంటింగ్ సంక్షిప్త చరిత్రను వివరించారు. అనంతరం అతిథులను వాణిజ్య శాస్త్ర విభాగం వారు ఘనంగా సత్కరించారు. కామర్స్ సీనియర్ అధ్యాపకులు ఎం.రామారావు వందన సమర్పణ చేశారు ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు, అధ్యాపకులు డాక్టర్ ఆనందకుమార్ బెనర్జీ, జహేదా బేగం, సుజాత, ప్రసాద్, నాగరత్నం, ఇతర అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు. **ప్రజాశక్తి-అవనిగడ్డ:** అవనిగడ్డ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వాణిజ్య శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో అంతర్జాతీయ అకౌంటింగ్ దినోత్సవాన్ని నిర్వహించారు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి ఉమారాణి అధ్యక్షత వహించారు. ఇండియన్ బ్యాంక్ అవనిగడ్డ బ్రాంచ్ మేనేజర్ కే శంకర్రావు ముఖ్యఅతిథిగా మాట్లాడారు. ప్రిన్సిపాల్ ఉమారాణి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె వి శాంతకుమారి అకౌంటింగ్ రంగం గురించి సుదీర్ఘంగా వివరించారు.కామర్స్ విభాగాధిపతి రాజీనా ల అంకారావు, వాణిజ్య విభాగం అధ్యాపకులను ప్రిన్సిపాల్, అధ్యాపకులు ప్రశంసించారు.




అవనిగడ్డలో

దేవస్థానం వ్యవస్థాపక ధర్మకర్తగా కాకాని

ప్రజాశక్తి-హనుమాన్ జంక్షన్

స్థానిక శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం వ్యవస్థాపక ధర్మకర్తగా కాకాని వెంకటేశ్వరరావు (బాబు) నియమితులయ్యారు. నూజివీడు రోడ్డులో ఉన్న ఈ దేవస్థానానికి కాకాని ఉమామహేశ్వరరావు వ్యవస్థాపక ధర్మకర్తగా వ్యవహరిస్తూ వచ్చారు. 2016లో ఆయన మరణించడంతో



ఆయన కుమారుడు,బాపులపాడు మాజీ ఉప సర్పంచ్ కాకాని బాబుని వంశపారంపర్య ధర్మకర్తగా నియమిస్తూ దేవాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్ మేడేపల్లి విజయరాజు ఉత్తర్వులు జారీ చేశారు. త్వరలోనే కాకాని బాబు ప్రమాణ స్వీకారం చేయించేందుకు ఏర్పాటు చేస్తున్నట్లు దేవాలయ ఇఒ యార్లగడ్డ శ్రీనివాస్ తెలిపారు. నాలుగు దశాబ్దాల క్రితమే నిర్మించిన ఈ ఆలయ అభివృద్ధికి ఇప్పటికే తన స్వంత నిధులతో విశేష కృషి చేసిన కాకాని బాబు వ్యవస్థాపక ధర్మకర్తగా నియామకం జరగడంపై పలువురు హర్షం వ్యక్తం చేశారు. 1999లో ఈ దేవస్థానాన్ని ప్రభుత్వం స్వాధీనం చేసుకుంది. దేవస్థానం అభివృద్ధికి అవసరమైన చర్యలు చేపట్టనున్నట్లు కాకాని బాబు తెలిపారు.

24న సాంకేతిక, సాహిత్య అంశాలపై పోటీలు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు

స్థానిక శేషాద్రిరావు ఇంజనీరింగ్ కళాశాలలో ప్రముఖ ఐఇఇఇ విద్యార్థి విభాగం వారి అనుసంధానంతో ఈసీఈ విభాగం నేతృత్వంలో తృష్ణ పేరిట ప్రతి సంవత్సరం లాగానే ఈ ఏడాది కూడా ఈనెల 24న వివిధ సాంకేతిక, సాంస్కృతిక, సాహిత్య పోటీలను నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ జివి ఎస్ ఎన్ ఆర్ వి ప్రసాద్ గురువారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పోటీల్లో సాంకేతిక పత్ర, పోస్టర్ ప్రదర్శన, క్విజ్, సాంకేతిక నమూనాల ప్రదర్శన, నృత్య ప్రదర్శన, సంగీత గాన, వాయిద్యాల ద్వారా సంగీత ప్రదర్శన పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రతి పోటీలో గెలుపొందిన వారికి ప్రథమ, ద్వితీయ బహుమతులు, పాల్గొన్న వారికి కరపత్రాలు ఇచ్చి ప్రోత్సహించనున్నట్లు ఆయన తెలిపారు.

ఉపాధి పనుల్లో భారీ అవినీతి


ప్రజాశక్తి-కోడూరు

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భారీ స్థాయిలో జరిగిన అవినీతి ఎట్టకేలకు బట్టబయలైంది. పథకం ద్వారా జరిగిన పనులకు సంబంధించి నిర్వహించిన సామాజిక తనిఖీల్లో పథకం సిబ్బంది, అధికారులు పాల్పడిన అవినీతి బహిర్గతమైంది. కోడూరు మండలంలోని 13 పంచాయతీలకు సంబంధించి రెండేళ్ల వ్యవధిలో పథకం ద్వారా రూ.7కోట్ల పనులు జరగగా, ఇందులో రూ.45.42 లక్షల నగదును పథకం అధికారులు, సిబ్బంది స్వాహా చేసినట్లు ఉన్నత అధికారులు నిర్ధారించారు. గురువారం స్థానిక కార్యాలయం వద్ద నిర్వహించిన బహిరంగ విచారణ గ్రామసభలో



మాట్లాడుతున్న అధికారి

ఏవో వెంకటలక్ష్మి పథకంలో జరిగిన అవినీతిని బట్టబయలు చేయడంతో పాటు పథకం క్షేత్రస్థాయి నుంచి మండల అధికారుల వరకు వ్యవహరించిన తీరుపై తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తంచేశారు. చేయని పనులు కూడా బిల్లులు పెట్టి నగదును స్వాహా చేయటంపై తీవ్రస్థాయిలో మండిపడడంతో పాటు రూ.45 లక్షల నగదును రికవరీ చేయాలని ఆదేశాలు జారీ చేశారు. జరిగిన పనుల్లో కూడా నాణ్యత లోపించిందని దీనిపై త్వరలో క్వాలిటీ కంట్రోల్ అధికారులు కూడా పరిశీలన చేయనున్నట్లు వెంకటలక్ష్మి చెప్పారు. జిల్లా కలెక్టర్‌తో పాటు పిడికి ఈ నివేదికను అందించినట్లు తెలిపారు. ఏపీడీ శ్రీలత, డైరెక్టర్ రామ్మోహనరావు, పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు, వివిఫ్‌ఏలు, సిబ్బంది పాల్గొన్నారు.



చెక్కును అందజేస్తున్న కైలే జ్ఞానమణి

చంద్రిక కుటుంబానికి చెక్కు అందజేత

ప్రజాశక్తి-పెదపారుపూడి

మండలంలోని కొర్నుపాడు గ్రామానికి చెందిన రేమల్లి చంద్రిక ఇటీవల మృతి చెందిన విషయం తెలిసిందే. పామర్రు నియోజకవర్గ ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ సీఎం ఆర్ ఎఫ్ ద్వారా రూ.2 లక్షలు మంజూ రుకు కృషిచేశారు. బాధిత కుటుంబానికి రూ.2 లక్షల చెక్కును వైసిపి జిల్లా మహిళా అధ్యక్షురాలు కైలే జ్ఞానమణి చేతుల మీదగా, ఎంపీపీ గోగం సురేష్ ఆధ్వర్యంలో గురువారం అందజేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు గోళ్ళ సోమేశ్వరరావు. మాజీ ఎంపీటీసీ రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక పూజలు


ప్రజాశక్తి-కోడూరు

కార్తీక మాస సందర్భంగా కోడూరు గ్రామంలోని శ్రీ షిరిడి సాయి దివ్య ధ్యాన జ్ఞాన మందిరంలో సహస్ర దీపాలంకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు అంబటిపూడి సత్యనారాయణ శర్మ సజ్జా వీర రాఘవయ్య దంపతులతో ప్రత్యేక పూజలు నిర్వహించారు.లింగేశ్వర స్వామి రూపాన్ని వివిధ రంగులతో చిత్రీకరించి చుట్టూ దీపాలంకరణ చేయించారు. దీపోత్సవ కార్యక్రమ ఏర్పాట్లను దేవాలయ చైర్మన్ రేపల్లె వెంకటనారాయణ(రఘు) పర్యవేక్షించారు.

బోర్‌వెల్ పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి-గన్నవరం

ఉంగుటూరు మండలం గారపాడు గ్రామం తాగునీటి అవసరాల రీత్యా ప్రధానమంత్రి ఆదర్శ గ్రామీణ యోజన గ్రాంట్ క్రింద నూతన బోర్ వెల్‌ను రూ.10 లక్షల విలువతో ఏర్పాటు చేయటానికి గురువారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొడాలి సుకన్య , ఉప సర్పంచ్ టి.కొండలరావు , వార్డు సభ్యులు, ఎం.పి.డి.,ఓ శ్రీ జి.ఎస్.వి శేషగిరిరావు, విస్తరణాధికారి ఎం.అమీర్ బాష , పంచాయతీ కార్యదర్శి జి.సత్య సాయి బాబు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.


చెక్కును అందజేస్తున్న ఆకుల శ్రీనివాసకుమార్

నిత్యాన్నదానానికి విరాళం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రి దుర్గమ్మ దేవస్థానంలో ప్రతిరోజూ జరిగే నిత్య అన్నదానం పథకానికి భవానీపురంకు చెందిన ఆకుల శ్రీనివాసకుమార్, కుటుంబ సభ్యులు రూ.1, 01,111లు ఆలయ కార్యనిర్వాహణాధికారి దర్భముళ్ల భ్రమరాంబని గురువారం కలిసి చెక్కురూపంలో విరాళం అందజేశారు. దాత కుటుంబానికి అమ్మవారి దర్శనం కల్పించిన అనంతరం ఆలయ అర్చకులు వేదాశీర్వచనం చేసి, శ్రీ అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం అందజేశారు.


పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే వెలంపల్లి, ఎమ్మెల్సీ రుహుల్లా

అయ్యప్ప పూజలో వెలంపల్లి

ప్రజాశక్తి - భవానీపురం : భవానీపురంలోని అకుల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో బుధవారం రాత్రి నిర్వహించిన అయ్యప్ప స్వామి వడి పూజ, అయ్యప్ప స్వామి భజన కార్యక్రమంలో మాజీ మంత్రి, విజయవాడ పశ్చిమ శాసన సభ్యులు వెలంపల్లి శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆకుల శ్రీనివాసరావు శాలువాకప్పి వెలంపల్లిని సత్కరించారు. అనంతరం ప్రసాదం పంపిణీ చేశారు. శాసన మండలి సభ్యులు ఎం.డి. రుహుల్లా, స్థానిక కార్పొరేటర్ యరడ్ల ఆంజనేయ రెడ్డి పాల్గొన్నారు.

నాడు నేడు పనులను వేగంగా పూర్తి చేయాలి

- ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు

ప్రజాశక్తి-విజయవాడ

నాడు-నేడు పనుల్లో భాగంగా ప్రభుత్వం వెచ్చిస్తున్న లక్షలాది రూపాయల్లో ప్రతి ఒక్క రూపాయి ఖర్చు చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్ ఢిల్లీరావు అధికారులు ఆదేశించారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలో జరుగుతున్న నాడు-నేడు అభివృద్ధి పనుల పురోగతిపై గురువారం రాష్ట్ర విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరి బి. రాజశేఖర్ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా నుండి ఎస్ ఢిల్లీరావు పాల్గొన్నారు. జిల్లాలో నాడు-నేడు పనుల ప్రగతిని కలెక్టర్ డిల్లీరావు రాష్ట్ర విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరి బి. రాజశేఖర్‌కు వివరించారు. వీడియోకాన్ఫరెన్స్ అనంతరం జిల్లా విద్యాశాఖ అధికారులు ఇంజనీరింగ్ అధికారులతో సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్ డిల్లీరావు నాడు-నేడు అధికారులకు తగు ఆదేశాలు ఇస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ పాఠశాలకు దీటుగా అభివృద్ధి చేయాడానికి లక్షలాది రూపాయలు వెచ్చిస్తున్నారని, దీనిలో ప్రతి ఒక్క రూపాయలు ఖర్చుపెట్టి పాఠశాలల అభివృద్ధి, మౌలిక సదుపాయల ఏర్పాటుకు పనిచేయవలసిన భాధ్యత అధికారులపై ఉందన్నారు. నిధులకు కొరత లేదని, ఇసుక, సిమెంట్, ఐరన్, కంకర, అందుబాటులో ఉన్నప్పటికి కొన్ని చోట్ల ఆశించిన స్థాయిలో పనులు జరగడంలేదని



క్షేత్రస్థాయిలో అలసత్వం వహిస్తే క్షేత్ర స్థాయి అధికారులపై తగు చర్యలు తీసుకోవాలని జిల్లా అధికారిణి సివి రేణుకను జిల్లా కలెక్టర్ డిల్లీరావు ఆదేశించారు. సమావేశంలో డిఇవో సివి రేణుక, విద్యాశాఖ, ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు

నిబద్ధత కలిగిన వ్యాపార దిగ్గజం చుక్కపల్లి పిచ్చయ్య

ఘనంగా పాపులర్ షూమార్టు 60వ వార్షికోత్సవ సంబరాలు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : దార్శనికత కలిగిన వ్యాపార దిగ్గజం చుక్కపల్లి పిచ్చయ్య అని, ఆయన మార్గదర్శకంలో పాపులర్ షూ మార్టు 60 ఏళ్లుగా వినియోగదారులకు చక్కని ఉత్పత్తులను అందిస్తుందని మార్గదర్శి చిట్‌ఫండ్ ప్రయిలవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ శైలజా కిరణ్ అన్నారు. పాపులర్ షూ మార్టు 60వ వార్షికోత్సవ సంబరాలు లబ్బీపేటలోని ఎస్.ఎస్. కన్వెన్షన్ హాల్‌లో గురువారం సాయంత్రం జరిగాయి. ఈసందర్భంగా సంస్థ ప్రస్తానంలో నిబద్ధతతో పనిచేసిన పలువురు సిబ్బంది, వ్యాపార భాగస్వామిలో సహకరించిన వారికి ఘన సత్కారం చేశారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న శైలజా కిరణ్ మాట్లాడుతూమ అంకితభావం, అలోచన, ముందుచూపు, వినియోగదారులకు సేవలను అందించడంతో పాటు మంచి ఉత్పత్తులను అందించడం కారణంగానే పాపులర్ షూ మార్టు 60 ఏళులగా వ్యాపారాభివృద్ధితో ఎంతో మంది ఆదరణ పొందుతుందని తెలిపారు. వ్యాపారంలో నాణ్యమైన ఉత్పత్తులను అందించి వినియోగదారుల మనన్నలు పొందడమే కాకుండా ఎన్నో సేవా కార్యక్రమాలు సంస్థ తరపున చేయడం వలన ఎంతో మంది హృదయాలలో పాపులర్ సంస్థ చిరస్థాయిగా నిలిచిపోతుందని అన్నారు. సంస్థ వ్యవస్థాఫకులు చుక్కపల్లి పిచ్చయ్య ఫుట్‌వేర్ రంగంలోనే అగ్రగణ్యులుగా ఉన్నారని ఆయనను ఆదర్శంగా తీసుకుని ఎంతో మంది ఈరంగంలో ముందుకు వచ్చారని తెలిపారు. శాంతా బయోటెక్నిక్స్ వ్యవస్థాపకులు పద్మభూషన్ డాక్టర్ వరప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ఏదైనా వ్యాపార సంస్థ 60 సంవత్సరాలు నిరాటకంగా కొనసాగడమంటే సామాన్య విషయం కాదన్నారు. చక్కటి ఆశయంతో, వినియోగదారులకు మంచి ఉత్పత్తులను అందించాలనే ఏకైక లక్ష్యంతో సంస్థ పనిచేసిందని అందుకే వ్యాపార రంగంలో అగ్రగామిగా ఉందని రానున్న కాలంలో మరింత మంది ఆదరణ పొందుతుందని పేర్కొన్నారు. పాపులర్ సూ మార్టు మేనేజింగ్ పార్టనర్ చుక్కపల్లి అరుణ్‌కుమార్ మాట్లాడుతూ పాపులర్ షూ మార్టును 1962లో విజయవాడ ప్రదాన కేంద్రంగా, తెనాలి, గుంటూరులో సింగిల్ షాపుతో ప్రారంభించినట్లు తెలిపారు. నేడు నాలుగు రాష్ట్రాలలో 156 శాఖలు ఉన్నాయన్నారు. వెయ్యి మందికిపైగా స్టాఫ్ పనిచేస్తున్నారని, 25 లక్షల మంది వినియోగదారులు


మాట్లాడుతున్న శైలాజాకిరణ్


వరప్రసాద్ రెడ్డి

ఉన్నారని తెలిపారు. సంస్థ లాభాలలో కొంత శాతాన్ని సేవా కార్యక్రమాలను వినియోగించాలనే ఉద్దేశంతో పాపులర్ సూ మార్టు గ్రూపు సంస్థల తరపున ట్రస్టును ఏర్పాటుచేసి కోట్లాది రూపాయలతో సేవా కార్యక్రమాలను నిర్వహించినట్లు తెలిపారు. తమ సంస్థలో పనిచేస్తే ఉద్యోగుల పిల్లల ఫీజులను కూడా తమ సంస్థ భరిస్తుందన్నారు. ఈఏడాది సుమారు 45 లక్షల రూపాయలు సంస్థ ఉద్యోగుల పిల్లలకు అందించినట్లు తెలిపారు.



ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం


జెండా ఆవిష్కరిస్తున్న నాయకులు


డప్పు వాయిద్యాలతో ప్రదర్శన


రూ.10 వేల విరాళం అందిస్తున్న చోరగుడి రవికాంత్


హాజరైన భవన నిర్మాణ కార్మికులు

బిల్డింగ్ అండ్ అదర్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర 7వ మహాసభ గురువారం కృష్ణాజిల్లా గుడివాడలో ప్రారంభమైంది. ఈ సందర్భంగా కార్మికులు భారీ ప్రదర్శన నిర్వహించారు. ర్యాలీలో ప్లకార్డులు, ఎర్ర జెండాలతో పాల్గొన్న కార్మికుల నినాదాలతో గుడివాడ పట్టణం హోరెత్తింది. ఈ కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.ఎ.గఫూర్, సిఐటియు జాతీయ కార్యదర్శి ఎం.సాయిబాబు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వి.ఉమామహేశ్వరరావు


పాటలు పాడుతున్న కళాకారులు


ప్రారంభోపన్యాసం చేస్తున్న సాయిబాబు





